# కండ్లపెల్లి ఎస్‌టిలకు ఇండ్లు మంజూరు చేయాలి



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:**ఊరికి ఆమడ దూరంలో అడవిలో విసిరేసినట్టు ఉన్న ఎస్టీలకు ఇండ్లు లేక నాన ఇబ్బందులు పడుతున్నారని వారికి ఇండ్లు మంజూర్ చేయడమే కాకుండా తండాకు రోడ్డ బస్సు సౌకర్యం కల్పించాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క కు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు మహంకాళి రాజన్న విజ్ఞప్తి చేశారు. దీనికి మంత్రి సీతక్క సానుకూలంగా స్పదించారని విచారించి అర్హులందరికి తక్షణమే ఇండ్లు మంజూర్ చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు ఆదేశించారని రాజన్న తెలిపారు. జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కండ్లపెల్లి గ్రామపంచాయితీ పరిధి లోని గల నాయకపు తండాలో 62 ఎస్టీ కుటుంబలున్నాయని వారు గుడిసెల్లో జీవనాన్ని సాగిస్తు ఇండ్లు లేక , రోడ్డు సౌకర్యం లేక ఎన్నో రకాల ఇబ్బందులు పడుతున్నారని మంత్రి సీతక్క దృష్టికి తీసుకువచ్చనని రాజన్న తెలిపారు. తండా వాసులు నిత్యావసర వస్తువులు రేషన్ సరుకులు, జబ్బు పడితే మందుల కోసం వేరే గ్రామనికి వెళ్లాలంటే చాలా కష్టపడుతున్నారని వాపోయారు. తండాకు బస్సు సౌకర్యం కూడా కల్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్ సమస్యకి పరిష్కరంగా రోడ్డు బస్సు , సౌకర్యం ఇండ్లు నిర్మాణం చేపట్టాలని మంత్రి ఆదేశించారని తెలిపారు.


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్

ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 06 జులై , 2025 | పేజీలు :08


# సిపిఐ జిల్లా 4వ మహాసభలకు సర్వం సిద్ధం..


## భారీ బహిరంగ సభ,రాష్ట్ర,జాతీయ, నాయకుల ప్రసంగాలు..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**నిర్మల్ జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)నాల్గవ మహాసభలకు సన్నద్ధమవుతోంది.జులై 6,ఆదివారం నాడు నిర్మల్ పట్టణంలో పెన్షనర్ భవన్ లో జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి.ఈ మహాసభలు పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపడంతో పాటు,జిల్లాలో పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో జరుగుతున్నాయి.భారీ ర్యాలీలో ప్రారంభం మహాసభల ప్రారంభంలో జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు.నిర్మల్ పట్టణంలోని గాంధీ పార్క్ నుండి ప్రారంభమై అంబేద్కర్ విగ్రహం నుండి పాత బస్టాండ్ మీదుగా పెన్షన్ భవనం వరకు ఈ ర్యాలీ కొనసాగనుంది.ఈ ర్యాలీలో వందలాది మంది పార్టీ కార్యకర్తలు,అనుబంధ సంఘాల సభ్యులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని చాటుకోనున్నారు.ర్యాలీ కోసం ట్రాఫిక్ మళ్లింపులు,భద్రతా ఏర్పాట్లుపై ఇప్పటికే పోలీసు అధికారులతో సమన్వయం చేస్తుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

**ముఖ్య అతిథుల హాజరు,కీలక ప్రసంగాలు:**



ఈ మహాసభలకు రాష్ట్ర స్థాయి నాయకులు హాజరుకానుండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,శాసనసభ్యులు సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యు లు చాడ వెంకటరెడ్డి,మాజీ శాసనసభ్యులు కలవేన శంకర్,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ సభలకు ముఖ్య అతిథులుగా హాజరవుతారు.వీరంతా పార్టీ ప్రస్తుత రాజకీయ పరిస్థితి,రాష్ట్రంలో ఎదుర్కొంటున్న సవాళ్లు,భవిష్యత్ కార్యాచరణ,కార్మిక,కర్షక సమస్యలు,నిరుద్యోగం వంటి అంశాలపై కీలక ప్రసంగాలు చేయనున్నారు.పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ ,ప్రభుత్వ విధానాలపై పోరాట,మార్గాలను సూచించే అవకాశం ఉంది.




**బహిరంగా సభ,లక్ష్యాలు:**

ర్యాలీ అనంతరం పెన్షన్ భవనం వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు.ఈ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరవుతారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.ఈ మహాసభలలో సిపిఐ అనుబంధ సంఘాలైన ఏఐటీయూసీ,ఎఐఎస్ఎఫ్, (ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్),ఎఐవైఎఫ్ (ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ఎఐకెఎస్(ఆల్ ఇండి యా కిసాన్ సభ) తదితర సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొననున్నారు.సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.వి లాస్,ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు భుక్య రమేష్ మాట్లాడుతూ,ఈ సభలు జిల్లాలో పార్టీ బలోపేతానికి,ప్రజల సమస్యలపై ఉద్యమాలను ఉధృతం చేయడానికి,భవిష్యత్ కార్యాచరణకు స్పష్టమైన దిశానిర్దేశం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.రాబోయే ఎన్నికల దృ ష్ట్యా పార్టీని పటిష్టం చేయడం, ప్రజల్లో సిపిఐ ఆశయాలను వి స్తృతంగా ప్రచా రం చే యడంవంటి అంశాలపై కూడా ఈ మహాసభల్లో చ ర్చించి తీర్మానా లు చేసే అవకాశం ఉంది.

# లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

## ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు డిమాండ్

**ప్రజాపక్షం / బెల్లంపల్లి :**బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్‌లు కార్మిక వర్గానికి ఏలాంటి ప్రయోజనాలు లేవని, బడా కార్పొరేట్ వ్యాపార వర్గాల ప్రయోజనాల కోసం మాత్రమే వాటిని అమలు చేస్తున్నారని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు విమర్శించారు. శనివారం బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ లో సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమావేశంలో పాల్గొని జూలై 9న తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లు బిజెపి ప్రభుత్వ మనుగడకు తోడ్పడే విధంగానే ఉన్నాయే తప్ప, కార్మికులకే ఏమాత్రం మేలు చేసేవి కావని, కార్మికుల సమ్మె హక్కు, సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు, వేతనాలు, బోనస్ వంటి అంశాలపై హక్కులు లేకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్న బిజెపి ప్రభుత్వం తన కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. లెబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని, జులై 9 న జరుగనున్న దేశవ్యాప్త సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆడేపూ రాజ మొగిలి, కొంకుల రాజేష్, విజ్జగిరి చంద్రశేఖర్, ఇ. రమేష్, కె. నరేష్, డి. రవి, జి. మొగిలి, కె. శ్రీనివాస్, కె. సతీష్, ఎన్. సత్తయ్య పాల్గొన్నారు.




# సంఘటిత శక్తిగా మారితేనే హిందువులకు రక్ష

## కరీంనగర్‌లో జగన్నాథ రథయాత్రలో కేంద్ర మంత్రి బండి సంజయ్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**పెహల్గాం ఘటన తరువాత హిందువుల ఆలోచనల్లో మార్పు వచ్చిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. హిందువులంతా ఏకమై ఓటు బ్యాంకుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. సంఘటిత శక్తిగా మారితేనే హిందువులకు రక్ష అని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం కరీంనగర్‌లో కొనసాగుతున్న జగన్నాథ రథయాత్రలో భాగంగా టవర్ సర్కిల్ వద్దకు విచ్చేసిన బండి సంజయ్ మాజీ మేయర్ సునీల్‌రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేష్, నిజామాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు బసవ లక్ష్మి నారాయ తదితరులతో కలిసి జగన్నాథ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు బండి సంజయ్‌కు ఆశీర్వచనం అందించారు. ఈ సంధర్భంగా సంజయ్ మాట్లాడుతూ కరీంనగర్‌లో శ్రీ జగన్నాథ్ రథయాత్ర అద్భుతంగా కొనసాగుతోందన్నారు. ఈ రథయాత్రలో పాల్గొంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయనే నమ్మకముందని, కరీంనగర్‌లో ఇది 4వ యాత్ర అని తెలిపారు. ప్రతి జిల్లాలో యాత్రను కొనసాగించడం ఆనవాయితీగా మారిందన్నారు. కరీంనగర్‌లో జగన్నాథ ఆలయాన్ని నిర్మించాలని నిర్ణయించామని, నిర్వాహకులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. భజనలతో, కీర్తనలతో భక్తి హోరు కొనసాగుతోందని, చిన్న పెద్దా తేడా లేకుండా అందరూ పాల్గొంటున్నారని తెలిపారు. సర్వేజన సుఖినోభవంతు అని కోరుకునే హిందువులపై దాడులు జరుగుతుంటే హిందూ సమాజంలో చైతన్యం వచ్చిందని, శనివారం కరీంనగర్ జగన్నాథ రథయాత్రకు అశేషంగా తరలివచ్చిన జనమే ఇందుకు నిదర్శనమన్నారు. రాబోయే రోజుల్లోనూ హిందువులంతా సంఘటిత శక్తిగా ఉండాలని, అందరికీ స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల అర్బన్ కాలనీలో నివసిస్తున్న పేద మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సత్య ప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆదేశాలతో డీఎంహెచ్ఓ డా. ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల అర్బన్ కాలనీలో శనివారం రోజున ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో సుమారు 300 పైగా మందిని వైద్యులు పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. డిఎంహెచ్ఓ డా.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్య సంబంధిత వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం వినియోగించుకోవాలని కోరారు. జగిత్యాల అర్బన్ కాలనీ కమ్యూనిటీ సేవా కార్యక్రమాలు ముందుంచి నడిపించడం అభినందనీయమని, ఇలాగే కొనసాగాలని కొనియాడారు. కార్యక్రమంలో వైద్యులు,ఎఎన్ఎం, ఆశావర్కర్లులు, సంఘం అధ్యక్షుడు రాజు,సి.చంద్రయ్య, నాగభూషణం, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థినికి ప్రిన్సిపాల్ అభినందన

**ప్రజాపక్షం/మల్లాపూర్ :**మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యను అభ్యసించి బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన దువ్వ మాధురిమను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భూమేష్ ప్రకటన ద్వారా అభినందించారు. ప్రతి విద్యార్థి మాధురిమను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని, మాధురిమను అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు.

## కమ్యూనిటీ భవనం మంజూరు కోసం మంత్రిని కలిసిన గ్రామస్థులు



**ప్రజాపక్షం/ముత్తారం/ మంథని :** మంథనికి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపల కార్యక్రమాలకు హాజరైన ఐటి మంత్రి శ్రీధర్ బాబు ని మంథని మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన దళితులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మంత్రి శ్రీధర్ బాబు తో మాట్లాడుతూ కాకర్లపల్లి గ్రామంలోని వ్యవసాయ కార్మిక సంఘం దళితులు మహిళా సంఘాలు సమావేశాలు జరుపుకోవడానికి ఇతర శుభ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి కమ్యూనిటీ భవనం లేక ఇబ్బందులు పడుతున్నామని దళిత కాలనీలో నాలుగు గుంటల స్థలం ఉన్నదని మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని కమ్యూనిటీ భవనానికి నిధులు మంజూరు ఇప్పించాలని కోరారు. స్పందించిన మంత్రి అధిక మొత్తంలో నిధులను మంజూరు చేయించి ఆకర్షణీయమైన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో దళితులు కుండారపు శ్రీనివాస్,మంథని రామ్ చందర్,మంథని రాజశేఖర్,మంథని సాగర్, మంథని సమ్మయ్య, బూ డిద రాజేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నా రు.

# దేశవ్యాప్తంగా జులై 9న సార్వత్రిక సమ్మె

### ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** బిజెపి ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధనాలు నిరసనగా కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు ఈనెల 9న జరిగే సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని ఎఐటీయుసి జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగు రాల భూమేశ్వర్ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా పెగడపల్లిలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం దేశంలో బడా పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందని దానిలో భాగంగానే పేద మధ్య తరగతి ప్రజలు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను పూర్తిగా నిర్వీర్యం చేసి నాలుగు లేబర్ కోడులుగా విభజించడానికి వారు తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. దేశ సహజ సంపదల ను పూర్తిగా దేశంలోని కార్పోరేట్ శక్తులకు ధారథం చేశారని, అదే క్రమంలో ఉద్యోగులను కార్మికులను దోపిడి చేసే విధంగా కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులను గుర్తించి ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం అందించాలని కోరారు. పలు కార్మిక సంఘాల డిమాండ్లు సాధించాలని సంకల్పంతో ఎఐటియుసి ఇతర సంఘాలతో ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా నాయకులు శనిగారపు ప్రవీణ్, మండల కన్వీనర్ రాచర్ల సురేష్, మండల నాయకులు గుడ్ల శ్రీనివాస్, దీకొండ రవి, ఆత్మకు రాజేష్లు పాల్గొన్నారు

## విద్య, విలువలపై దృష్టి పెట్టే విద్యా విధానం వల్లే ఫలితాలు సాధ్యం

### కండ్లపెల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సరిత దేవి



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం కండ్లపెల్లి మోడల్ స్కూల్ లో పదవ తరగతి పూర్తి చేసిన ఎనిమిది మంది విద్యార్థులకు బాసరలోని ఐఐఐటీకి ఎంపిక కావడం జరిగిందని కండ్లపెల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సరితా దేవి తెలిపారు. ట్రిపుల్ ఐటీలో ప్రవేశాలకు చాలా పోటీ ఉన్నప్పటికీ కండ్లపెల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభతో నిలబడ్డారని వారన్నారు. ఎం.రాజేష్, వి.కార్తీష, టి.దీపికా రాణి, టి.అక్షిత, డి.కీర్తన, డి.రిషిత, బి.హర్షిణి, ఆర్.మహతి ట్రిపుల్ ఐటీకి ఎంపికైయ్యారు. ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులను కండ్లపెల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సరితా దేవి, వైస్ ప్రిన్సిపల్ నాగేష్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించారు.ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ మోడల్ స్కూల్ విద్యార్థులకు ప్రపంచ స్థాయి అవకాశాలు కలగాలని, విద్యతో పాటు విలువలపై దృష్టి పెట్టే విద్యా విధానం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని కండ్లపెల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సరిత దేవి అన్నారు.

## యూరియా కేటాయింపుల్లో తెలంగాణపై వివక్ష వద్దు...

### కొమిరెడ్డి కరంచంద్

**ప్రజాపక్షం / మెట్ పల్లి :** రామగుండం ఎరువుల కర్మాగారం కంపెనీ నుంచి రాష్ట్రానికి అందాల్సిన యూరియాలో కేంద్ర ప్రభుత్వం కోత విధించడం పై రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతుందని టిపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కంరంచంద్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన శినివారం చరవాణి ద్వారా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రనికి రావాల్సిన యూరియా కోటపై కేంద్ర ప్రభుత్వం ఆనుసరిస్తున్న మైఖరిని ఖండించారు. వ్యవసాయ రంగంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కోంటున్న రైతంగానికి కేంద్ర ప్రభుత్వం యూరియా కోటాలో కోతవీధించడం రైతులకు ఆశనిపాతంల మారిందని ధ్వజమెత్తారు.

కేంద్రానికి రైతలపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తెలంగాణ రాష్ట్రానికి రావల్సిన యూరియా కోటాను సకాలంలో అందించి రైతులకు అదుకోవాలని వారు కోరారు.

# గ్రామాల్లో మొదలైన పీర్ల సంబరాలు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** గ్రామాల్లో పీర్ల పండుగ సంబరాలు ఘనంగా కొనసాగుతున్నాయి.మొహర్రం( పీర్ల పండుగ )పర్వదినం పురస్కరించుకొని కుల మతాలకు అతీతంగా గ్రామాల్లో పీర్ల పండుగను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది .ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంతో పాటు పల్లెల్లో పీర్ల పండుగ కొత్త శోభను తెచ్చి పెట్టింది . హిందువులు ,ముస్లిం సోదరులు ,కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి ఆనందంగా జరుపుకునే పీర్ల పండుగ వేడుకలు ఉత్సాహంగా కొనసాగినాయి.ప్రతి ఏడాది ఆనవాయితీగా గ్రామస్తులంతా ఏకమై గ్రామ నడిబొడ్డున ప్రతిష్టాపించిన పీర్ల కుట్టంలో మొహర్రం మాసంలో పుణ్యం కలగాలని కోరుకుంటూ కొంతమంది భక్తులు వారం రోజులపాటు ఉపవాస దీక్షలు చేపడతారు .గ్రామస్తులంతా పెద్ద ఎత్తున వారం రోజులపాటు రాత్రి వేళల్లో డప్పు దరువులు మధ్య ఓహో..జాంబియా ,ఓ లంపల్లి జాంబియా నాతోటి మాట్లాడు నాంపల్లి జాంబియా .ఒకటే పీరు తొలి మసీదు ,ఏమేమి కావాలి సామికి నల్లగొండ మౌలాలికి పాటలు పాడుకుంటూ పీర్ల చావడిలో వెలసిన నిప్పుల గుండం చుట్టూ మతాలకు అతీతంగా స్నేహపూర్వక సంబంధాలతో చేసే ,ఆలయ్ బాలయ్ పాడుతూ ఆటను చూడటానికి ఊరి జనమంతా తరలివచ్చి గంటల తరబడి ఆసక్తిగా తిలకించినారు .డప్పు చప్పుల మధ్య పీర్లను ఊరేగింపుగా ఇంటింటికి తిరగగా ఊదు ,దట్టీలు ,మాలిద ముద్దులు ,బెల్లం కానుకలు సమర్పించుకొని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు .గ్రామ ప్రధాన వీధుల్లో డప్పు చప్పుళ్ళ మధ్య పీర్లను ఊరేగించి నిమజ్జనం చేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఉత్సవాల ముగింపు కార్యక్రమం ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా కుల మతాలకు అతీతంగా జనజాతరలా కొనసాగింది.

## సోషల్ మీడియా అబద్ధపు ప్రచారాలను నమ్మొద్దు

**ప్రజాపక్షం/మల్లాపూర్:** వానా కాల పంట సీజన్‌కు యూరియా కొరత ఉందంటూ సోషల్‌మీడియాలో వచ్చే అబద్దపు ప్రచారాలను రైతులు ఎవరూ నమ్మొద్దని మండల వ్యవసాయ శాఖ అధికారిణి లావణ్య అన్నారు. ఈ మేరకు చిట్టాపూర్ గ్రామంలోని పిఎసిఎస్, ఆశ్రిత ఫర్టిలైజర్, లింగారెడ్డి ఫర్టిలైజర్, ఈశ్వర ఎరువుల దుకాణాలను శనివారం తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లు, బిల్‌బుక్‌లను పరిశీలించారు. పిఎసిఎస్ చిట్టాపూర్ నందు ఒకే రైతుకు ఎక్కువ మొత్తంలో ఇవ్వడం పట్ల సంజాయిషీ కోరుతూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు మండలానికి 1130 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, జూలై నెలకు 700 మెట్రిక్ టన్నుల యూరియా అలాట్‌మెంట్ ఉందని తెలిపారు. డీలర్స్ తప్పనిసరిగా ఎరువులు ఈ పాస్ మిషన్ ద్వారానే అమ్మాలని, రైతులు ఎరువులు కొనే ముందు పట్టాపాస్ పుస్తకం, ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. మండలంలో యూరియా కొరత ఎక్కడా లేదని సోషల్ మీడియా వదంతులను నమ్మొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.

## రక్షిత మంచినీటి పైపుల మరమ్మతులు



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల కేంద్రంలోని రక్షిత మంచినీరు సరఫరా చేసే ప్రధాన పైపులైను ఓ రైతు పొలం చదును చేస్తుండగా పైపులైను పగలడంతో గ్రామంలో రక్షిత మంచినీరు సరఫరా నిలిచిపోయింది. ఈ సమాచారం తెలుసుకున్న ముత్తారం గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ వెంటనే తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పగిలిపోయిన పైపులైను కి మరమ్మత్తు చేయించారు.అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ ముత్తారం మానేరు వాగు నుండి వాటర్ ట్యాంక్ వరకు ప్రధాన పైపులైను వేయడం జరిగిందని పైప్ లైన్ ఉన్నచోట్ల రైతులు గమనించి పైపులైన్ పగలకుండా చూసుకొని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అందించేరక్షితమంచినీరుసరఫరాకోసంసహకరించాలని అ న్నారు.

## క్షణికావేశంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం సరికాదు

### ఆత్మహత్యాయత్నం నుంచి రక్షించిన మాజీ వైస్ ఎంపిపి




**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు మంథని ప్రధాన రహదారిపై ఆత్మహత్యాయత్నంకు ప్రయత్నిస్తున్న ఓ వ్యక్తి ప్రాణాలను మాజీ వైస్ ఎంపీపీ కాపాడారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన చొప్పరి సది(38)శనివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ముత్తారం నుండి ఓడేడు వెళ్లే ప్రధాన రహదారి ముత్తారం మూలమలుపు కొద్ది దూరంలో చొప్పరి సది అనే వ్యక్తి దారి వెంట వచ్చి పోయే వాహనాల కింద పడి చనిపోతానంటూ వాహనాల ముందు పడేందుకు వెళ్లడాన్ని రహదారి పక్కనే పొలం పనులు చేసుకుంటున్న మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రావు గమనించి అతడిని అడ్డుకున్నారు.ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన సదికి నీవు చనిపోతే నీ భార్య,ఇద్దరు పిల్లలు ఎలా అంటూ సది క్షణికావేశంలో ఇలాంటి నిర్ణయం తప్పు అంటూ కౌన్సిలింగ్ నిర్వహించిన రవీందర్ రావు ఇక్కడి విషయాన్ని ముత్తారం పోలీసులకు, సది బంధువుల దృష్టికి మాజీ వైస్ ఎంపీపీ ఫోన్ ద్వారా తెలిపారు. కాగా సది ని ఆత్మహత్య ఆలోచనల నుండి కాపాడిన మాజీ వైస్ ఎంపీపీని సది బంధువులతో పాటు మండల ప్రజలు అభినందించారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి



**ప్రజాపక్షం/వీణవంక:**వీణవంక మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.78 లక్షల నిధులవ్యయంతోతో నిర్మించిన సిసి రోడ్ల పనులను స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితో కలిసి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం ప్రారంభించారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ ఇంటికి వెళ్లారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రోడ్లకు అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని, తాను ఎంపిగా కేంద్ర మంత్రిగా ఉంటూ ఎక్కువ నిధులు కరీంనగర్ పార్లమెంటుకు తీసుకువచ్చానంటే అవి రోడ్ల కోసమేనని పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ‘చల్ల’కు సన్మానం

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**ఇటీవల జరిగిన మున్నూరు కాపు రాష్ట్ర ఎన్నికలలో ఏకగ్రీవంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకమైన చల్ల హరిశంకర్ను జ్యోతినగర్ మున్నూరు కాపు సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్త అనిల్‌కుమార్, దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సంధర్బంగా చల్ల హరిశంకర్ మాట్లాడుతూ రాష్ట్రమంతా ఒ కే కులం ఒకే సంఘం అనే నినాదంతో ముందుకు వెళ్తూ మున్నూరు కాపుల ఐక్యతను చాటాలన్నారు. ఐక్యతగా ఉన్నప్పుడే రాజ్యాధికారం మన సొంతమవుతుందన్నారు. ఈ సందర్భంగా జ్యోతినగర్ మున్నూరు కాపు సంఘ సభ్యలను అభినందిస్తూ ప్రబుత్వం ద్వారా సంఘ భవనానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు దూలూరు జగన్మోహన్‌రావు, నరాల హరికృష్ణ, నరెడ్ల గోపి, కొట్టె శ్రీనివాస్, అద్దంకి మహేందర్, మిడిదొడ్డి నవీన్ కుమార్, గుమ్మడి శ్రీనివాస్, రాచమల్ల రాజు, మాదాసు సంజీవ్,జిలోజి శ్రీనివాస్, లింగమూర్తితో పాటు మున్నూరు కాపు సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్‌టియు కొత్తపల్లి మండల శాఖ ఎన్నిక

**ప్రజాపక్షం/కరీంనగర్:**స్టేట్ టీచర్స్ యూనియన్ కొత్తపల్లి మండల శాఖ నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా వెలిచాల వెంకటస్వామి(పిఎస్ చింతకుంట), తాడూరి మాధవస్వామి(పిఎస్ ఆసిఫ్‌నగర్)లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అద్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఆర్ శ్రీనివాస్, కట్టా రవీంద్రచారిలు తెలిపారు. జిల్లా కౌన్సిలర్లుగా మహాదేవుని నారాయణ స్వామి, మహమ్మద్ హాజీ పాషా, గంప రాజేంద్రప్రసాద్‌లు, అసోసియేట్ అధ్యక్షులుగా పి.కుమార్, ఉపాధ్యక్షులుగా శ్రీహర్ష, రవీందర్, ఉమాదేవి, దామెర రమణ, కార్యదర్శులుగా బి.సాయి, పి.సుమంత్, టి.సాల్మన్ రెడ్డిలు ఎన్నికైనట్లు వారు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పలు పాఠశాలల్లో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించి వారు మాట్లాడుతూ పాఠశాలల్లో నూతనంగా చేరిన విధ్యార్థులందరికీ తగినన్ని పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, నోట్ బుక్స్ సమకూర్చాలని పాఠశాలల్లో పెరిగిన సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను కేటాయించాలన్నారు.

# అకౌంట్‌లో డబ్బుల మాయాజాలం

### నిరక్షరాస్యులను టార్గెట్ చేస్తున్న గ్రామ వర్తక వ్యాపారి

**ప్రజాపక్షం/శంకరపట్నం:**శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన ఆడెపు అశోక్ అనే కిరాణం దుకాణం నడిపిస్తూనే ఐసిఐసిఐ బ్యాంకు ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. గ్రామంలోని నిరక్షరాస్యలు, వృద్దులు, పింఛన్ తీసుకునే వారు బ్యాంకుకు వెళ్లలేక అతని వద్ద నుంచి పిఓఎస్ మిషన్‌పై వేలిముద్ర థంబ్ వేసి డబ్బులు తీసుకుంటుంటారు. ఇదే అదునుగా అశోక్ నిరక్షరాస్యులను, వృద్దులను తంబు వేయించుకుని అకౌంట్‌లో బ్యాలెన్స చెక్ చేసిన తర్వాత తన వ్యక్తిగత అవసరాల కోసం వారికి డబ్బులు లేవని చెబుతూ ఆ డబ్బులను తన వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటున్న సంఘటనలు గతంలో అనేకం జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా గత నెల 23న కనుకుంట్ల చిన్న కొమురయ్య అనే రైతుకు రైతు భరోసా డబ్బులు పడ్డాయో లేదా అని చెక్ చేసుకోవడానికి అశోక్ వద్దకు వెళ్లాడు. అతను రెండు సార్లు థంబు వేయించుకుని అకౌంట్‌లో డబ్బులు పడలేదని చెప్పి కొమురయ్యను తిరిగి పంపించాడు. కాగా కొమురయ్య అకౌంట్‌లో రైతుభరోసా డబ్మలు రూ.18750లను అశోక్ తన అకౌంట్‌లో జమ చేసుకున్నాడు. కనుకుంట్ల కొమురయ్య ఈ నెల 5న డబ్బులు తీసుకోవడానికి తన కొడుకు సంపత్‌తో కలిసి బ్యాంకుకు వెళ్లారు. అకౌంట్‌లో చెక్ చేయగా డబ్బులు లేవని బ్యాంకు అధికారులు తెలిపారు. లావాదేవీలు పరిశీలించగా జూన్ 23న కొమురయ్య అకౌంట్ నుంచి డబ్బులు అశోక్ అకౌంట్‌లో జమ చేయడం జరిగిందని తెలిసింది. దీంతో కొమురయ్య అశోక్‌ను నిలదీయగా మొదట డబ్బులు పడలేదని చెప్పాడు. తీరా స్టేట్‌మెంట్ చూపించేసరికి ఎవరికి చెప్పొద్దని కొమురయ్య బ్రతిమిలాడడం మొదలుపెట్టాడు. అశోక్ అనే వ్యక్తి గతంలోనూ కొంతమంది అకౌంట్‌లో నుంచి డబ్బులు తీసుకుని వాడుకున్న సంఘటనలు గ్రామంలో జరిగినట్లు తెలిసింది. ఈ విషయాన్ని పోలీసు స్టేషన్ వరకు వెళ్లకుండా గ్రామ పంచాయతీలో పంచాయతీ నిర్వహించి పదివేలకు బదులు రూ.20 వేల జరిమానా కట్టి ఏదోరకంగా బయటపడ్డాడు. అశోక్ మాయాజాలానికి ఎంతమంది మోసపోతున్నారోనని గ్రామస్తులు వాపోతున్నారు. అతనిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొన్న పులిమాధవి

**ప్రజాపక్షం/రామడుగు:**గుజరాత్ రాష్ట్రంలోని(బుజ్) జూన్ 28 నుంచి జులై 3 వరకు జరిగిన జాతీయస్థాయి హ్యాండ్ బాల్ సీనియర్ మహిళ హెచ్‌ఎఫ్ఐకు ఎంపికై పోటీలలో పాల్గొన్న రామంగుండకు చెందిన తెలంగాణ జట్టు క్రీడాకారిని ఏఆర్ కానిస్టేబుల్ పులి మాధవిని రామగుండం పోలీస్ కమిషనర్ అంభార్ కిషోర్‌ఝా అభినందించి మెమొంటోను అందజేశారు. ఆయన వెంటన రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ దామోదర్ పాల్గొన్నారు. కాగా మే 28 నుంచి 30 వరకు మందమర్రిలో జరిగిన సీనియర్ మహిళ హ్యాండ్‌బాల్ స్టేట్ లెవల్ చాంపియన్‌షిప్ పోటీలలో కరీంనగర్ జిల్లా జట్టు తరపున ఆడి అత్యంత ప్రతిభతో తెలంగాణ జట్టు తరపున జాతీయ పోటీలకు ఎంపికయ్యారని హ్యాండ్ బాల్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బసరమేణి లక్ష్మ ణ్‌లు తెలిపారు. ఈ మేరకు తెలంగాణ హ్యాండ్‌బా ల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్యామల పవన్ కు మార్, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, ఒలంపిక్ అసోసియేష న్ అసోసియేషన్ అధ్యక్ష కార్యర్శులు నందెల్లి మహిపాల్ రెడ్డి, గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, పెటా సంఘం అధ్యక్ష కార్యదర్శులు బాబు శ్రీనివాస్, ఆడెపు శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కాసర్ల ఆనంద్‌కుమార్,కార్యదర్శి,సభ్యులు,క్రీడాకారులుహర్షంవ్యక్తం చేశారు.

## కరీంనగర్ పర్యాటకరంగ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఏదీ?

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోసిఎం అస్యూరెన్స్ నిధులతో కరీంనగర్ నగరపాలక సంస్థకు కేటాయించిన జెట్ స్కి స్కూటర్‌లను పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు తరలించడాన్ని బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో అడ్డుకుని లేక్ పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. కరీంనగర్ నగర ప్రజల డబ్బులతో కొనుగోలు చేసిన స్కూటర్‌ను వెంటనే తిరిగి తీసుకురావాలంటూ నినాదాలు చేశారు. ధర్నా విషయం తెలుసుకున్న పర్యాటకశాఖ అధికారులు తిరిగి జెట్ స్కి స్కూటర్‌ను మానేరు నదిలో యధాస్థానానికి చేర్చారు. ఈ సంధర్బంగా హరిశంకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కెసిఆర్‌సిఎంగా మాజీ మంత్రి గంగుల కమలాకర్ ప్రత్యేక దృష్టితో కరీంనగర్ పట్టణాన్ని అభివృద్ధిలో హైదరాబాద్ తర్వాత రెండోస్థానంగా ఉంచేందుకు వందల కోట్ల రూపాయలు తీసుకువచ్చి అభివృద్ధిచేసారన్నారు. అందులో భాగంగా 24 టీఎంసీల నీటి విలువ సామర్ధ్యం గల లోయర్ మానేరు నదియందు పర్యాటకరంగంగా అభివృద్ధి చేసేందుకు రెండు జెట్ స్కి స్కూటర్లను, స్కూఈజ్ బోట్‌లను కొనుగోలు చేసి పర్యాటకులకు ఆహ్లాదకరంగా ఉండేందుకు బోట్లను నడిపిన విషయాన్ని గుర్తు చేశారు. ఓవైపు మానేరు రివర్ ఫ్రంట్ పనులు ఆపేశారని, ఎల్ఎండిలో నీటి నిలువ డెడ్ స్టోరేజీకి పడిపోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎల్ఎండిలో నీళ్లు నింపడంతో పాటు పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రివర్ ఫ్రంట్ పనులు పూర్తి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కరీంనగర్ ప్రజలకు సంబంధించిన ఆస్తిని తరలించాలని చూస్తే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అడ్డుకుంటుందని హెచ్చరించారు.

మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పోరేటర్లు దిండిగాల మహేష్, ఏవి రమణ, మాజీ వైస్ ఎంపిపి తిరుపతి నాయక్, మైనార్టీ శాఖ అధ్యక్షుడు మీర్ షౌకత్ అలీ, ప్రధాన కార్యదర్శి వాజిద్ హుస్సేన్, పార్టీ డివిజన్ అధ్యక్షుడు చేతి చంద్రశేఖర్, ఆరె రవి, జల్లోజి శ్రీనివాస్, నారదాసు వసంతరావు, నదీమ్, ఒడ్నాల రాజు, పటేల్ సుధీర్ రెడ్డి, కొత్త అనిల్ కుమార్, బిఆర్ఎస్‌వి నాయకు లు చుక్క శ్రీనివాస్, నరేష్ రెడ్డి, నాయకులు ధీరజ్, ఉమాశంకర్, పలువురు బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## న్యూమిలీనియం పాఠశాలలో పేరెంట్స్ ఓరియంటేషన్ డే



**ప్రజాపక్షం/జమ్మికుంట:**న్యూమిలీనియం ఎడ్యుకేషన ల్ ఇన్సిట్యూషన్స్ ఆధ్వర్యంలో పేరెంట్స్ ఓరియంటేషన్ డేను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై పాఠశాల విద్యా విధానం, పిల్లల అభివృద్ధి మార్గదర్శకాలు తదితర విషయాలపై అవగాహన పొందారు. వారి ఉత్సాహం, భాగస్వామ్యం పాఠశాల అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషిస్తోందని నిర్వాహకులు తెలిపారు. ఈ సంధర్బంగా ప్రిన్సిపాల్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారం వల్లే విధ్యార్థుల ప్రగతి వేగవంతమవుతుందని, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరవడం హర్షనీయమన్నారు. ప్రిన్సిపాల్ విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి నడిస్తేనే మంచి మౌలిక స్థంభం అని పేర్కొన్నారు. చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఓరియంటేషన్ కార్యక్రమాల ద్వారా తల్లిదండ్రులకు స్పష్టత పెరుగుతుందని, ఇది పిల్లలపై దృష్టిని మరింత మెరుగుపరుస్తుందన్నారు. తలిదండ్రులు కార్యక్రమం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యాప్రమాణాలు, పాఠశాల నిబద్ధతపై విశ్వాసం కలిగి ఉన్నామని పేర్కొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తత

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:**సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలో 100 రోజుల ప్రణాళిక లో భాగంగా మెయిన్ రోడ్, వార్డుల వెంట పారిశుధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ,ఇంటి పరిసర ప్రాంతాలలో ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని, డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇళ్లలోని చెత్తను తడి, పొడి చెత్తగా రెండు డబ్బాలో వేరుచేసి వార్డులోకి వచ్చే స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని తడి పొడి చెత్త పైన అవగాహన కల్పించారు.శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు వార్డు అధికారులు వినాయక్,ఆర్ పి లు సిబ్బంది శ్రావణ్ కుమా ర్,రాజ్ కుమార్ ,వార్డు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటి బాసరలో సీటు సాధించిన ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థిని

**ప్రజాపక్షం/చిగురుమామిడి:**చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామానికి చెందిన శ్రీనివాస్, రేణుకల కుమార్తె జి.సాత్విక 6 నుంచి 10 వ తరగతి వరకు స్థానిక ముల్కనూర్ మోడల్ స్కూల్‌లో చదివింది. పదో తరగతిలో 566 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకును సాధించింది. ఐఐటి బాసర వారు ప్రకటించిన ఫలితాలో జి.సాత్వికకు మొదటి ఫేస్ కౌన్సిలింగ్‌లో సీటు సాధించిందని ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ తెలిపారు. విధ్యార్థిని జి.సాత్వికను ఉపాధ్యాయులు, విధ్యార్థులు, ఇందుర్తి గ్రామస్తులు అభినందించారు.

## తెలంగాణ వంట రుచుల ప్రదర్శన

**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కరీంనగర్‌లో రేకుర్తిలో గల సెయింట్ జార్జినోస్ బ్లాక్‌లో శనివారం తెలంగాణ వంట రుచుల ప్రదర్శన నిర్వహించారు. విధ్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చైర్మన్ డాక్టర్. ఫాతిమా రెడ్డి తెలిపారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ యొక్క ప్రాముఖ్యతను కళ్లకు కట్టేలా వంటలు ఘుమఘుమలాడాయని, అందుకు సహకరించిన తల్లిదండ్రులకు, అద్బుతంగా ప్రదర్శ చేస్తూ వివరించిన విధ్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

## బిజెపి నాయకునికి కేంద్రమంత్రి బండి పరామర్శ

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**ఇల్లందకుంట మండలంలోని భోగంపాడు గ్రామానికి చెందిన బిజెపి మాజీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి తల్లి సింగిరెడ్డి రాధమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కరీంనగర్ ఎంపి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం తిరుపతిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సంధర్బంగా ఆమె చిత్రపటానికి పూలదండ వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, నాయకులు రఘు, సంపత్‌రావు, బైరెడ్డి రమణారెడ్డి, మల్లేష్, పల్లపు రవి, పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన గౌడ సంఘం నాయకులు



**ప్రజాపక్షం/రామడుగు:**కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌ను శనివారం రామడుగు మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘం సభ్యులు, బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్బంగా గౌడ సంఘం కమ్యూనిటీ హాలు ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరీ చేయాలని సంఘ సభ్యులు విజ్ఞప్తి చేశారు. అందుకు సానుకూలంగా స్పందించి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు గోనెపల్లి రాజయ్య, సంఘం కార్యవర్గ సభ్యులు రాజయ్య, తిరుపతి, పరశురాం, శ్రీకాంత్, మనోజ్, శంకర్, శ్రీనివాస్, బిజెపి నాయకులు ప్రబాకర్ యాదవ్, ఒంటెల కరుణాకర్ రెడ్డి, గౌడ సంఘం డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

### కమిషనర్ ఆకుల వెంకటేష్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు.శనివారం రోజున మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందికి మరియు సానిటేషన్ సిబ్బందికి ఆరోగ్యంపై ఫిజికల్ ట్రైలర్ ఏరోబిక్ సెంటర్ శ్రీనివాస్ చేత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రైనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ పరిశుద్ధ సిబ్బంది ప్రతిరోజూ పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ఎంతో కష్టపడుతున్నారని వారు దుమ్ము ధూళిలో మరియు వంగి బరువు లేపడం జరుగుతుందని నూనె వస్తువులు చిన్నపాటి ఎక్సర్సైజులు చేస్తూ వారు తీసుకోవలసిన జాగ్రత్తలపై కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషమని అన్నారు .ఈ సందర్భంగా కమిషనర్ గారు శ్రీనివాస్ ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఈ సతీష్, టిపిఓ నరేష్, టి పి ఎస్ వినయ్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్యాంక్ బండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంలో భాగంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు,సిఎమ్‌డిఎ(కమిషనర్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ) , జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం రోజున మినీ ట్యాంక్ బండ్ పై (ఎల్లమ్మ గుండమ్మ చెరువు) సిబ్బంది, వార్డ్ ఆఫీసర్లతో కలిసి చెరువులోని ట్యాంక్ బండ్ పై గల చెత్తను ప్లాస్టిక్ కవర్లు మరియు వ్యర్థాలను తొలిగించడం జరిగింది. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు మరియు పర్యాటకులు ట్యాంక్ బండ్ మరియు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వాటర్ బాటిల్స్, తిను బండరాలు,ట్యాంక్ బండ్ పై వేయకుండా అక్కడ ఏర్పాటు చేసినటువంటి డస్ట్ బిన్ లో వేయాలని, పూజ సామగ్రి చెరువులో వేయకుండా మెట్లపైన ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణంతోనే మానవ మనుగడ

### జమతీస్లామే హింద్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ హై జావిద్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:**పర్యావరణంతోనే మానవ మనుగడ అని పెద్దపల్లి జమాతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హై జావిద్, పట్టణ అధ్యక్షులు ఎం ఎ. మోహిద్ అన్నారు. శనివారం రోజున స్థానిక ఫారెన్ మోడల్ స్కూల్లో పిల్లలచే మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమాతే ఇస్లామీ హింద్ సిఐఒ చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మట్టి లో చేతులు భారతదేశం తో హృదయాలు మిషన్ వృక్షారోపణ – 10 లక్షల మొక్కల కార్యక్రమంజూన్ 25 నుండి జూలై 25, 2025 వరకు చేపట్టిందని,ఈ క్రమంలో భాగంగా పెద్దపల్లి లోని ఫారాన్ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ మైదానంలో మొక్కల నాటే కార్యక్రమం చేపట్టి విద్యార్థులచే మొక్కలు నాటించామని, మొక్కల యొక్క శాస్త్రీయప్రాముఖ్యతను వివరించారు. చెట్లు కార్బన్ డయాక్సైడ్‌ను తీసుకొని ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయని, వాయు కాలుష్యాన్ని తగ్గిస్తాయని, నేల ోషన్ నివారించడంలో సహాయపడతాయని, జీవవైవిధ్యాన్ని కాపాడతాయని మరియు వాతావరణ మార్పులను నియంత్రించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని వివరించారు.ఈ కార్యక్రమంలో జమాతె ఇస్లామీ హింద్ ఎమ్ఎ రౌఫ్ అజీజీ, షేక్ అహ్మద్, మహమ్మద్ బాషు, మహమ్మద్ జమీర్ ఉద్దీన్, మహమ్మద్ రఫీక్, మిర్జా ఇమ్రాన్ బేగ్ , అయ్యూబ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మునిసిపల్ మాజీ కౌన్సిలర్ సబీర్ ఖాన్, మునిసిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ లకు మొక్క లు అందించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ముగిసిన క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** మదర్ థెరిస్సాఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న ఇంజనీరింగ్ మరియు ఎంబీఏ విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ప్రముఖ కంపెనీలు అయినటువంటి ఫాక్స్ కాన్, రైటర్, తేజస్ నెట్వర్క్, ముత్తూట్ ఫైనాన్స్, టాటా టెలి సర్వీస్, టీం లీస్, జెన్ టెక్నాలజీస్, ప్రీమియర్ ఎనర్జీ వారు కళాశాలను సందర్శించి క్యాంపస్ సెలెక్షన్స్ ను నిర్వహించారు.ఇందులో బాగంగా 200 మంది గాను 118 విద్యార్థులు ఏంపిక కావడం జరిగింది. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్, డైరెక్టర్ నవత లు మాట్లాడుతూ తమ కళాశాలలోని విద్యార్థులను ఎంపిక చేయుట నిమిత్తం వచ్చినటువంటి కంపెనీలకి ప్రత్యేక కృతజ్ఞతలు,కళాశాలలో వంద శాంతం ప్లేస్మెంట్స్ లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల యొక్క నైపుణ్యం పెంపొందించడంలో పాటు క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్‌లు నిర్వహించి అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలలో ముందున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టులకు పరిహారం వెంటనే ఇవ్వాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:**రాష్ట్రంలో విధి నిర్వహణలో భాగంగా రోడ్డు ప్రమాదాలలో గాయపడిన, అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం ఆర్థికంగా నష్టపోయిన జర్నలిస్టులకు తెలంగాణ మీడియా అకాడమీ తరుపున ఇవ్వాల్సిన నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని తెలంగాణ మీడియా అకాడమీ కార్యాలయంలో మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్ వెంకటేశ్వరరావు ను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఏడాదికాలంగా అనేక మంది జర్నలిస్టులు రోడ్డు ప్రమాదాలు జరిగి, అదేవిధంగా అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలలో చికిత్స పొంది డబ్బులు ఖర్చు చేసుకొని ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని అన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మీడియా అకాడమీ తరపున నిధులు మంజూరు చేస్తుందని, కానీ మీడియా అకాడమీ కమిటీ సమావేశాలు లబ్ధిదారులను గుర్తించే విషయంలో జాప్యం చేస్తుందని అన్నారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి అదే విధంగా అనారోగ్య బారినపడిన అనేకమంది జర్నలిస్టులు నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో కమిటీ సమావేశాలు నిర్వహించి పరిహారం కోసం దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులను గుర్తించి నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావును కోరారు.కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్ ,పెద్దపల్లి జిల్లా నాయకులు , శివ పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి




**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:**కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ జూలై 9 న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను సింగరేణి లో జయప్రదం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఏఐటియుసి మడ్డి ఎల్లా గౌడ్, ఐఎన్టీయుసి సదానందం, సిఐటియు మెండె శ్రీనివాస్, టిబిజికెఎస్ వడ్డెపెల్లి శంకర్, ఐఎఫ్టీయు కట్ట విశ్వనాథం లు కోరారు. శనివారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ ఇంక్లైన్ లో జరిగిన ద్వారా సమావేశం లో వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 9 న జేఏసీ ఆధ్వర్యంలో జరుప తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని, కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్ ల విధానాన్ని రద్దు చేయాలని, 44 కార్మిక చట్టాలను యధావిధిగా ఉంచాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇట్టి చట్టాలను రద్దు చేస్తూ 4 కోడు లుగా విభజించి కార్మిక చట్టాలు లేకుండా, కార్మిక సంఘాలు లేకుండా, వేతన కమిటీలు లేకుండా కార్మికులను కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని బ్రిటిష్ కాలం నాటి చట్టాలను రద్దు చేసుకొని, అనేక పోరాటాల ద్వారా 44 చట్టాలను సాధించుకోవడం జరిగిందని , వీటిని కాపాడుకోవడం కోసం ఈనెల 9 న జరుగు దేశ వ్యాప్త సమ్మెలో, సింగరేణిలో ఉన్న సంఘటిత, అసంఘటిత కార్మికులు, ఓపెన్ కాస్ట్ ఓబి కార్మికులు యావత్తు సింగరేణి కార్మిక వర్గం ఈ సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమ్మె సందర్భంగా యాజమాన్యం కు ఇచ్చిన సమ్మె నోటీసు లో నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కొత్త గనులు కేటాయించాలని, సింగరేణి లో ప్రైవేటు కు ఇచ్చిన బొగ్గు బ్లాక్ లను కంపెనీకి ఇవ్వాలని, మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, స్వంత ఇంటి పథకం అమలు చేయాలని, తదితర డిమాండ్ లపై సమ్మె నోటీసును అందజేయడం జరిగిందని వారు పేర్కొన్నారు.ఇంకా ఈ సమావేశంలో ఎఐటియుసి నాయకులు,టిబిజికేఎస్ నాయకులు మాదాసు రాంమూర్తి, ఎఐటియుసి నాయకులు ,జెఎసి సంఘాల నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టు నుంచి మాజీ ఎమ్మెల్యే పేరు తొలగింపు

**ప్రజాపక్షం / వేములవాడ టౌన్:** ఓటర్ల జాబితా నుంచి వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు పేరు తొలగించారు. ఈ మేరకు రెవెన్యూ శాఖ అధికారులు శనివారం నోటీసును రెండో బైపాస్ లో ఉన్న ఆయన నివాసానికి అతికించారు. రమేష్ బాబు భారత పౌరుడు కాదని హైకోర్టు తీర్పిచ్చిన విషయం తెలిసిందే. ఓటరు జాబితాలో పేరు తొలగింపుపై గతంలో నోటిసులను అధికారులు ఇచ్చారు. కానీ, రమేష్ బాబు వాటికి సమాధానం ఇవ్వకపోవడంతో వేములవాడ నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్ నెం.176లో ఓటుగా నమోదైన చెన్నమనేని రమేష్ పేరు తొలగించినట్లు అధికారికంగా ప్రకటించారు.దీనితో 1960 ఓటర్ల నమోదు నియమావళి ప్రకారం చెన్నమనేని రమేష్ పేరును అధికారికంగా ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్లు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మరియు వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు.

## విరసం సభ కరపత్రం ఆవిష్కరణ

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :**హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రేపు జరగబోయే విరసం సంసభను జయప్రదం చేయాలని విప్లవ రచయితల సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య పిలుపునిచ్చారు.శనివారం రోజున సాయంత్రం స్థానిక పెద్దపెల్లి అమరవీరుల స్థూపం వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరమైన మాట్లాడుతూ విరసం ఆవిర్భావ దినం సందర్భంగా విరసం ఆధ్వర్యంలో హైదరాబాద్,బాగ్ లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం, 6 జూలై 2025 నఉదయం 10 గంటల నుండి సాయంత్రం 530గంటల వరకు సభ జరుగుతుందని,కాల్పుల విరమణ ఒప్పందాలు, విప్లవోద్యమా పంథా, మార్క్సిస్ట్ దృక్పథం మరియుతెలంగాణలో కాల్పుల విరమణ ఆవశ్యకత అనే అంశాలపై వక్తలు మాట్లాడుతారనివక్తలుగా జస్టిస్ చంద్రకుమార్,ప్రొ. రమా మేల్కోటే,ప్రొ. మాడభూషి శ్రీధర్,ప్రొ. హరగోపాల్,ప్రొ. కోదండరామ్,అరుణోదయ విమలక్క, కా. సాధినేని వెంకటేశ్వరరావు,కా. పోటు రంగా రావు లు ప్రసంగిస్తారని తెలిపారు. ప్రజాస్వామిక వాదులు,రచయితలు, విద్యార్థి, కార్మిక, మేధావులు ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం ఉమ్మడికరీంనగర్ జిల్లా కమిటీ నాయకులు బొంకూరి లక్ష్మణ్, నక్క సత్యనారాయణ,రెడ్డిరాజుల సంపత్,దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడి సుదర్శన్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా నాయకులు గుమ్మడి కొమరయ్య, పులిపాక రవీందర్, గాండ్ల మల్లేశం, కారెంగుల సరేందర్, బండి శంకర్, ఆవునూరి జగన్, తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఓ లకు శిక్షణ

**ప్రజాపక్షం / చందుర్తి :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్య మండలం లోని బిఎల్ఓ లకు శనివారం మండల కేంద్రం లోని రైతువేదిక భవనం లో రిసోర్స్ పర్సన్ శ్రీధర్ ఆధ్వర్యం లో శిక్షణ తరగతులు నిర్వహించారు.గ్రామాల్లోని నూతన ఓటర్ల నమోదు , పోలింగ్ బూత్ లు తదితర అంశాలపై అవగాహణ కల్పించి , వారి సందేహాలను నివృతి చేశారు.ఈ కార్యక్రమం లో డిప్యూటి తహసిల్దార్ శ్రీలత , ఆర్ ఐ లు , పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటిన దాతలు

**ప్రజా పక్షం/ వేములవాడ:** బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామానికి చెందిన రాజూరి లలితవ్వ (79) నిన్న రాత్రి మృతి చెందారు. భర్త, కొడుకు, కోడలు గతంలోనే మృతి చెందగా, లలితవ్వ తన అంగవైకల్యం గల మనుమడు, మనుమరాళ్లతో జీవనం సాగిస్తూ వచ్చారు. కడు నిరుపేద పరిస్థితుల్లో ఉన్న ఈ కుటుంబానికి దహన సంస్కారాలు నిర్వహించేందుకు కూడా ఆర్థికంగా చేతకానివస్థలో, మానవత్వాన్ని చాటుతూ మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ద్వారా పలువురు దాతలు ముందుకొచ్చారు. సహాయానికి సంబంధించిన సమాచారం కొన్ని వాట్సాప్ గ్రూపులలో ప్రచారం చేయగా, 12 గంటల వ్యవధిలోనే దాతలు స్పందించి మొత్తం రూ.21,000 విరాళాలుగా అందించారు. ఈ మొత్తాన్ని ట్రస్ట్ తరఫున లలితవ్వ మనుమడు రాజూరి రాజశేఖర్‌కు శనివారం అందజేసినట్లు ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ, ఇలా అవసరమైన సమయంలో స్పందించి, మానవత్వంతో ముందుకు వచ్చిన ప్రతి దాతకు మేము హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గ్రామస్థులు , తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పవార్ రామారావుకు సన్మానం

ప్రజాపక్షం/భైంసా : కుబీర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ముందు ఆక్రమణలు తొలగించినదుకు,ఎన్నో సంవత్సరాల సమస్య తీరిందని తెలియజేస్తూ కుబీర్ విఠలేశ్వర ఆలయ కమిటీ సభ్యులు ముధోల్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ను సన్మానించారు.ఆస్పత్రి ముందు ఉన్న షెడ్ల వల్ల వర్షం పడితే వరద నీరంతా ఆలయంలోకి వచ్చేది అన్నారు.ఈ సమస్య పై హైకోర్టుకు వెళ్లడం జరిగిందని,అదేవిధంగా ఎమ్మెల్యే,అధికారులు సహకారంతో 20 సంవత్సరాల కల నెరవేరిందన్నారు.అదేవిధంగా ఆసుపత్రి ముందు సిసి రోడ్ డ్రైనేజ్ నిర్మాణానికి కోటి 45 లక్షల రూపాయలు మంజూరు చేయించినందుకు ధన్యవాదములు తెలియజేశారు. అధ్యక్షుడు డాక్టర్ పెంటాజి, ఉపాధ్యక్షుడు సూది రాజన్న, నాయకులు కందూరి సాయినాథ్, సభ్యులు శంకర్,దత్తు సింగ్,వాసు,శ్రీకర్ తదితరులు ఉన్నారు.

## మార్కెట్ కమిటీ, ఆత్మ చైర్మన్‌లకు సన్మానం

ప్రజాపక్షం/ముధోల్ : ఇటీవల నూతనంగా ఎన్నుకోబడ్డ ముధోల్ డివిజన్ ఆత్మ చైర్మన్ గన్ను నర్సారెడ్డి,భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పటేల్ లను శనివారం ఎంపిడిఓ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.ముధోల్ రైతులకు అందుబాటులో ఉండి వారికి సేవలందించాలని వారిని కోరారు.రైతులకు సేవలందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని పార్టీ తాము చేసిన కృషిని గుర్తించి బాధ్యతలు అప్పగించిందని తెలిపారు.ఇచ్చిన బాధ్యతను తమ కర్తవ్యంగా భావించిసేవలందిస్తామని హామీనిచ్చారు. అనంతరం ఆత్మ చైర్మన్ కార్యాలయం కొరకు ఏడిఏ వినయ్ బాబు తోసంబంధిత కార్యాలయాన్ని సందర్శించడం జరిగింది.త్వరలోనే ఆత్మ చైర్మన్ కార్యాలయం ఏర్పాటు చేస్తామని ఏడిఏ వినయ్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శివకుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రావులగంగారెడ్డి, నాయకులు,రావుల శ్రీనివాస్, పల్లోల నాగేష్,అజీజ్ ,కిషన్ పటేల్ ,పోతారెడ్డి,అనిత్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఆకాష్‌కు సన్మానం

ప్రజాపక్షం/భైంసా:భైంసా డివిజన్లో నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన (డివై, డియం అండ్ హెచ్ఓ) డాక్టర్ ఆకాష్ కలిసి డివిజన్ తరుపున శుభాకాంక్షలు తెలపడం జరిగింది.గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీలు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్సలు సమస్యల గురించి వారికి విన్నవించడం జరిగింది,ఈ కార్యక్రమంలో డివిజన్ ఆర్ఎంపి సోదరులు మోహన్ విజయ్‌కుమార్, కపిల్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికి రేషన్ కార్డులు

ప్రజాపక్షం/భైంసా : అర్హులైన వారందరికి త్వరితగతిన రేషన్ కార్డులు అందజేశాల చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ జిల్లా అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశించారు. రేషన్ కార్డులు త్వరితగతిన ఇవ్వాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ జాప్యం చేయడం సరికాదన్నారు.గత పది సంవత్సరాలు గా రేషన్ కార్డులు అందక పేద ప్రజలుఇబ్బందులు పడుతున్నారన్నారు. ధరఖాస్తు చేసుకున్న వారికి కార్డులు ఇవ్వాలన్నారు.

# నారాయణ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/మంచిర్యాల ప్రతినిధి: మంచిర్యాల జిల్లా కేంద్రంలో నారాయణ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ, అక్రమ పుస్తక విక్రయాలపై చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ బచ్చలి అభిరామ్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నారాయణ పాఠశాలలు విద్యాశాఖ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని, అధిక ఫీజులు వసూలు చేస్తూ, ప్రభుత్వం అనుమతించని పాఠ్యపుస్తకాలు, పుస్తకాలు, పెన్నులు, షూ, టై, బెల్టు అమ్ముతూ విద్యను వ్యాపారంగా మలుస్తుందని విమర్శించారు. జిల్లా, మండల విద్యాశాఖ అధికారులకు సమాచారం ఇచ్చినా నిమ్మకు నీరేత్తినట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జిఓ 1, 10, 42, 92 లను ఉల్లంఘిస్తూ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రతి పాఠశాల తమ పాఠశాలలోని ఫీజు వివరాలను నోటీస్ బోర్డుపై ఉంచే విధంగా చూడాలని కోరారు. విశాలమైన తరగతి గదులు లేకుండా తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలల అనుమతులు రద్దు చేయాలని, జిల్లాలో నారాయణ పాఠశాలలు స్వచ్ఛందంగా నడిపిస్తున్న వ్యవస్థకు స్వస్తి పలకాలని అన్నారు. పాఠశాలల ఇష్టారాజ్యంతో విద్యార్థులు, తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడుతుందని, దీంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ప్రణయ్, నవీన్, భాను ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చట్టాల గురించి తెలుసుకోవాలి



ప్రజాపక్షం / హాజీపూర్ : విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లీగల్ సర్వీసెస్ అథారిటీ మంచిర్యాల జిల్లా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎండి సంధాని తెలిపారు. శనివారం మంచిర్యాల జిల్లా ముల్కల్లలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలురు)లో న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సంహితలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు భారతీయ న్యాయ సహితంలోని పోక్సో వంటి ముఖ్యమైన చట్టాలతో పాటు, ఇటీవల అమలులోకి వచ్చిన నూతన న్యాయ మార్పులపై వివరాలు ఇచ్చారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ, చట్టాలపై స్పష్టమైన అవగాహన కలిగించే కార్యక్రమాన్ని ఎండి సంధాని సమన్వయ పరిచారు. కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సూపరింటెండెంట్ భాస్కర్, డిప్యూటీ చీఫ్ రోడ్డ శ్రీనివాస్, అసిస్టెంట్ కౌన్సిల్ ఆర్.ఆర్. రాములు, సబ్బని సదయ్య పాల్గొన్నారు. అనంతరం ప్రిన్సిపల్ కె. మోహన్ మాట్లాడుతూ, విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, రెండవ శనివారం వచ్చిన తల్లిదండ్రులకు కూడా ఈ విషయాలు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె. మహేశ్వరరావు, అధ్యాపకులు డాక్టర్ నాగేష్, ప్రమోద్, సంతోష్ గౌడ్, కిరణ్, సంధ్య, ఉదయశ్రీ, శృతి, శరణ్య, సత్యనారాయణ, శ్రీనివాస్, వినయ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి విధానాల వల్ల కార్మికులకు భారీ నష్టం



ప్రజాపక్షం / మందమర్రి : కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తుండటంపై నిరసనగా ఈనెల 9వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల జెఎసి పిలుపునిచ్చింది. శనివారం కెకె 5 గనిపై జరిగిన ద్వార సమావేశంలో జెఎసి వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో ఉన్న కార్మిక చట్టాలను వ్యతిరేకించి 44 కార్మిక చట్టాలు సాధించుకున్నాం. ఇప్పుడు వాటిని నాలుగు కార్మిక కోడ్‌లుగా విభజించి, కార్మిక చట్టాలు, కార్మిక సంఘాలు, వేతన కమిటీలు లేని పరిస్థితి తలెత్తేలా చేస్తున్నారు. ఈ విధానాల వల్ల కార్మికుల హక్కులు నాశనమవుతాయి. కార్మికులను, సంఘాలను నిర్వీర్యం చేసే కుట్రకు ఇది భాగం అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, సింగరేణిలో ఉన్న సంఘటిత, అసంఘటిత కార్మికులు, ఓపెన్‌కాస్ట్, ఓబి కార్మికులు, యావత్తు సింగరేణి సంస్థ కార్మికులు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కే సమ్మయ్య, ఐఎన్‌టియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, సిఐటియు జనరల్ సెక్రటరీ నాగరాజు గోపాల్, టిబిజికెఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బడికెల సంపత్ కుమార్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, కంది శ్రీనివాస్, సోమిశెట్టి రాజేశం, గాండ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వాలు చిన్నచూపు



ప్రజాపక్షం/భైంసా : బాసర ఆలయం పునర్నిర్మాణం చేపట్టకపోతే వచ్చే దసరా,దీపావళి సమయంలో ప్రభుత్వ తీరుపై నిరాహారదీక్షకు దిగుతానని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ హెచ్చరించారు. తహసీల్దార్ కార్యాలయం కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా మీడియా తో మాట్లాడారు. బాసర ఆలయ అభివృద్ధిపై అప్పటి,ఇప్పటి ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నాయన్నారు.వెనక్కి మళ్ళిన 42 కోట్ల నిధులను సత్వరం ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళన పోరాటాలను తీవ్రతరం చేస్తామన్నారు. గతంలో ఆదెల్లికి,బాసర ఆలయానికి ఒక్కో దానికి 50 కోట్లు నిధులిస్తే..అక్కడ పనులు జరిగాయని, ఇక్కడ గత పనులు జరిగాయని, ఇక్కడ గత పాలకుల నిర్లక్ష్యం ధోరణి వల్ల నిధులు వెనక్కి వెళ్ళాయన్నారు. 2027లో గోదావరి పుష్కరాలు వస్తున్న తరుణంలో వెనక్కిమళ్ళిన 42 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## కల్దుర్కిలో సహకార దినోత్సవం



ప్రజాపక్షం/బోధన్: అంతర్జాతీయ సహకార దినోత్సవాలను పురస్కరించుకొని శనివారం బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలోని ప్రాథమిక సహకార సంఘంలో అంతర్జాతీయ సహకార సంఘ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘం ఆవరణలో అధ్యక్షులు గింజపల్లి శరత్ ఆధ్వర్యంలో సహకార జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రకాష్, మాదవ్‌రావు, రాము, పర్వయ్య, కల్దుర్కి గ్రామ రైతులు, కార్యదర్శి శ్రీనివాస్‌చారి, సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటికి ఆరుగురు విద్యార్థులు

ప్రజాపక్షం/జన్నారం: జన్నారం మండలంలోని కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆరుగురు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటి ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఉన్నత విద్యకు అర్హత సాధించారు. రాథోడ్ యోగేశ్వర్, ఎల్పుల నరేందర్, కొత్త అనిల్, ముగల హరిక, కామెర హరిక, పెరుగు అక్షరలు సీటు సాధించారు. సీటు సాధించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో పాటు పలువురు అభినందించారు.

## 7న ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవానికి సన్నాహం

ప్రజాపక్షం/ జన్నారం : ఎంఆర్‌పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి గ్రామ స్థాయిలో నిర్వహించాలని జన్నారం మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు కొండుకూరి ప్రభుదాస్ పేర్కొన్నారు. శనివారం జన్నారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎంఆర్‌పిఎస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జులై 7న గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణ చేయాలని, ఇందుకోసం జెండా గద్దెలు సిద్ధం చేయాలని, ప్రతి మండలంలో ఆవిర్భావ దినోత్సవం నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు కొండుకూరి ప్రభుదాస్‌తో పాటు మండల ప్రధాన కార్యదర్శి జంగం రవి, దుమల్ల రమేష్, దుమల్ల ఎల్లయ్య, ముల్కల రమేష్, దుమల్ల ప్రవీణ్, మామిడిపల్లి రాహుల్, ఈర్ల గంగన్న, సిపెల్లి రాజన్న, ముడుగు శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

ప్రజాపక్షం / సిర్పూర్ టి :సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని కార్యకర్తలు, నాయకులు శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వారి సహాయకులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు లావణ్య మాట్లాడుతూ పాల్వాయి హరీష్ బాబు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, ఆయన జన్మదినాన్ని ఉపయోగించుకొని సేవా కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని, ఇది ప్రజల్లో ఆయన పట్ల ఉన్న ఆదరణను, ప్రజాసేవ పట్ల ఆయనకున్న నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలుముల శంకర్, రాచర్ల మహేష్, అశోక్ ఆర్యా, నేరెళ్ల అశోక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ కొమురయ్యకు ఘన సన్మానం

ప్రజాపక్షం / పెంచికల్‌పేట్ : మండలంలో రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహించి, ప్రజలకు అందుబాటులో ఉండి శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేసిన ఎస్ఐ కొమురయ్యను బదిలీ నేపథ్యంలో స్థానికులు ఘనంగా సన్మానించారు. శనివారం పెంచికల్‌పేట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉపాసి సంజీవ్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించి, చెడు వ్యసనాలపై అవగాహన కల్పించి, యువతను క్రీడలవైపు మళ్ళించి, మంచి మార్గ నిర్దేశనం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు, పత్రికా మిత్రులు, నాయకులు, యువకులు కలిసి ఎస్ఐ కొమురయ్యకు శాలువా కప్పి, బొక్కె అందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పెంచికల్‌పేట్ మండలంలో నుంచి ఎస్ఐ కొమురయ్యను జిల్లా ఎస్పి కార్యాలయానికి బదిలీ చేసినట్లు, ఆయన స్థానంలో నూతన ఎస్ఐగా అనిల్ కుమార్ బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు శ్రీనివాస్, సుధాకర్, చంద్రమౌళి, బుజంగరావు, నాయకులు తిరుపతి, శ్రీనివాస్, రాజన్న, రమేష్, పాత్రికేయులు రాజేష్, శ్రీధర్, రాజాగౌడ్, యువకులు ఇస్తారి, కొండయ్య, సాయి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంలో అన్నసత్రం

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్‌జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని గాంధీవాడలో గల అతి పురాతనమైన బాగుల హనుమాన్ మందిరంలో శనివారం రోజున స్థానిక భక్తులు అన్న సత్రం నిర్వహించారు. ఈ బాగుల హనుమాన్ మందిరం చాలా పురాతనమైనదని స్థానిక గ్రామస్తులు వివరించారు. ఈ హనుమాన్ మందిరంలో శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అన్న సత్రం నిర్వహించినట్లు తెలిపారు. ఈ మందిరానికి ప్రతి శనివారం రోజు అనేక మంది భక్తులు వచ్చి వారు మొక్కిన మొక్కులు తీర్చుకుంటున్నారు.

## 7న విఠలేశ్వర మందిరంలో భజన

**ప్రజాపక్షం /నందిపేట్ :** నవీపేట్ మండలంలోని యంచ గ్రామంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా విఠలేశ్వర మందిరంలో భక్తులు ఉపవాస దీక్షతో ఉండి భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు. సోమవారం ఉదయం జన్నేపల్లి గ్రామానికి చెందిన బోడ ప్రభుదాస్ అన్నదాన సత్రం నిర్వహిస్తారు. భక్తులు హాజరు కావాలని కోరారు.

## రాబోయే ఎన్నికల్లో సత్తా చాటాలి

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా ఛాటాలని టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. శనివారం ఆయన నివాసంలో ఉమ్మడి జిల్లాల మాజీ జడ్పీ చైర్మెన్ దఫేదర్ రాజు, నిజామాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మెన్ దఫేదర్ రాజు, నిజామాబాద్ జిల్లా జడ్పీ చైర్మెన్ దాదన్న గారి విఠల్‌రావు, ముసీవుద్దీన్‌లు కేఈఆర్‌ను కలిశారు.మాజీసీఎంకేసీఆర్ ఆరోగ్య పరిస్థితి గురించి వాకాబు చేశారు. రానున్న ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## 'నిజాంసాగర్'లో ఓ బాలునికి డెంగీ నిర్ధారణ

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో 14 సంవత్సరాల బాలునికి డెంగ్యూ నిర్ధారణ అయినట్లు నిజాంసాగర్ మండల వైద్యాధికారి రోహిత్‌కుమార్ తెలిపారు. గత వారం, పది రోజులుగా బాలునికి తీవ్రమైన జ్వరం వస్తుండడంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ నిర్ధారణ అయిందన్నారు. దీంతో గ్రామంలోని పాజిటీవ్ వచ్చిన బాలుని ఇంటి పరిసరాలను పరిశీలించిన వైద్య బృందం సమీపంలోని మరో 50 ఇండ్లను పరిశీలించగా అందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారని వైధ్యులు తెలిపారు. ఈ మేరకు గ్రామస్థులు తమ ఇంటి పరిసరాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉంటే తద్వారా దోమలు తమ సంతతిని పెంచుకుని ప్రజలను అంటువ్యాదుల బారిన పడేస్తాయని కాలనీ వాసులకు సూచించారు. వైధ్యసిబ్బంది, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ఉన్నారు.

## సామూహికంగా మొక్కలు నాటారు..

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:** వనమహోత్సవాన్ని పురస్కరించుకుని సారంగాపూర్ మండలంలోని చించోలి గ్రామ పంచాయతీలో శనివారం సామూహికంగా మొక్కలు నాటారు.కలెక్టర్ అభిలాష అభినవ్,అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,అధికారులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# 'నందిపేట్'లో ఏ వార్డు చూసినా.. దుర్గంధమే!



**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఏ వార్డు చూసినా దుర్గంధమే. రోడ్డుపైన చెత్తా చెదారంతో నిండిపోతే మరోవైపు మురికి నీరు రోడ్డుపై పారుతున్న దృశ్యం. అన్ని వార్డులు అధ్వాన్నంగా మారాయి. జరా పట్టించుకోండి అంటూ కాలనీవాసులు ప్రత్యేక అధికారిని, గ్రామ కార్యదర్శిని వేడుకుంటున్నారు. ఈ వార్డులో గతంలో ఎప్పుడో నిర్మించిన రోడ్డు మురికి కాలువ ఉండడంతో మురికి నీరు రోడ్డుపై నుంచి పారుతున్నాయని కాలనీ వాసులు అంటున్నారు. కనీసం మురికి కాలువలు నిర్మించ లేదు. సిమెంటు రోడ్లు వేయడం లేదు. ఉపాధి హామీ కింద, జాతీయ రోజ్‌గార్ పథకం కింద మంజూరైన సిమెంటు రోడ్డులే కనిపిస్తాయి. మేజర్ గ్రామ పంచాయతీకి తైబజార్ పన్నుల రూపేణ లక్షల రూపాయలు ఆదాయం వస్తుంది. కానీ మురికి కాలువలు గాని, సిమెంటు రోడ్లు వేయడం లేదని గ్రామస్తుల ఆరోపణ. ఈ విషయం పలుమార్లు గ్రామ కార్యదర్శి దృష్టికి తెచ్చినా ఫలిలం లేదని వారు ఆరోపించారు. ప్రస్తుతానికి ఎప్పుడో నిర్మించిన మురికి కాలువ రాళ్లు గ్రామ పంచాయతీ సిబ్బందితో సరిచేస్తే మురికినీరు రోడ్డుపైకి రావని ఆ పని చేయించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. అన్ని వార్డులలో ఇదే పరిస్తితి ఉందని గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి వెంటనే ఈ వార్డు పనులు చేయించాలని కోరుతున్నారు.

# భర్త గొంతు కోసి హతమార్చిన భార్య

**ప్రజాపక్షం/బోధన్:** భార్య తన భర్త గొంతు, మర్మాంగాన్ని కోసి హతమార్చిన దారుణ ఘటన నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని మినార్‌పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. దేశ్య నాయక్ భార్య సాలు బాయ్ గొంతుకోసి అతి కిరాతకంగా హతమార్చింది. రాత్రి భార్యభర్తల మధ్య వివాదం నెలకొని దేశ్య నాయక్ ఇంటిలో అరుపులు కేకలు విన్న స్థానికులు హుటాహుటిన చేరుకున్నారు. దేశ్య నాయక్ ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండటం చూసిన స్థానికులు వెంటనే బోధన్ పట్టణంలోని జిల్లా ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. దేశ్య నాయక్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్యభర్తల మధ్య గొడవకు గల కారణమా.., హత్యకు గల కారణాలు తెలియరాలేదని రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. సాలుబాయి, ఆమె కుమారునిపై అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** కాగజ్‌నగర్ మండలం చింతగూడ కోయవాగు గ్రామానికి చెందిన షేక్ గఫూర్ ఇటీవల మృతి చెందాడు. షేక్ గఫూర్ మృతిచెందిన విషయం తెలుసుకున్న అతనితో కలిసి జడ్‌పిహెచ్ఎస్ చింతగూడ పాఠశాలలో 1999 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన మిత్రుల బృందం శనివారం అతని కుటుంబానికి బియ్యం, నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. తమ తోటి మిత్రుడు మృతిచెందడం బాధాకరమని అన్నారు. భవిష్యత్తులోనూ తమ మిత్రుడి కుటుంబానికి అండగా ఉంటామని అతని కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ముంజం ఆనంద్‌కుమార్, గోమాస్ శ్రీనివాస్, రామిల్ల శ్యాంసుందర్, ఇ. రాము, కె. బిక్షపతి, ఎ. తిరుపతి, ఎండి అక్బర్‌తో పాటు మిత్రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు జన్మదినానికి ఏర్పాట్లు




**ప్రజాపక్షం/నిజాంసాగర్:** జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పుట్టినరోజు వేడుకలను జయప్రదం చేయాలని మహ్మద్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీంధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మహ్మద్‌నగర్ మండలకేంద్రం నుండి పిట్లం వరకు ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ ఉంటుందని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ పాత్రికేయుల సమావేశంలో ఎస్టీసెల్ లోక్యానాయక్, మండల నాయకులు రమేష్ యాదవ్, కోరమండల్ సాయాగౌడ్, తోట రాజు, సిర్నపల్లి శంకర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న గురునామ సంకీర్తన

**ప్రజాపక్షం/భీమ్‌గల్:** వేల్పూర్ మండలం అమీనపూర్‌లోని గోవిందగిరి స్వామి కళ్యాణ మండపంలో గత మూడురోజుల నుండి అఖండ గురునామ సంకీర్తన కొనసాగుతుంది.గోవిందగిరి స్వామి శిశ్యుడు రాఘవేంద్రస్వామి అధ్వర్యంలో కొనసాగుతుంది,ఈ సందర్భగా ఆయన మాట్లాడుతు నవవిధ భక్తి మార్గాల ద్వారా భగవంతున్ని చేరుకోవచ్చని తెలిపారు.ప్రతి ఒక్కరు ఆత్యాధ్మిక మార్గంలో నడవాలని గురువులను పూజించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యూరియా కొరతతో రైతులు ఆందోళన

## బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్‌పటేల్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** యూరియా కొరతతో రైతులు ఆందోళన చెందుతున్నారని జిల్లా రైతులకు అందేలా చూడాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డికి బీజేపీ జిల్లా తరపున వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఈ వానకాలంలో సుమారు 4 లక్షల 15 వేల ఎకరాల్లో వరి పంట సాగు జరిగనిట్లు వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారని ఈ సాగుకు 75 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ఇప్పటివరకు కేవలం 25 వేల 580 మెట్రిక్ టన్నుల యూరియానే రైతులకు సరఫరా చేయబడిందన్నారు. సుమారు 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఉండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. యూరియా దొరకక రైతులు సొసైటీలు, డీలర్ల చుట్టూ తిరుగుతూ పడిగాపులు కాస్తున్నారని, కొన్ని సొసైటీలకు ఇంకా యూరియా కేటాయింపులు లేకపోవటంతో రైతులు ముందుగానే డబ్బులు కట్టి యూరియా తెప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్న యూరియా దొరకడం లేదన్నారు. ప్రైవేట్ డీలర్లు, బడారైతులు పెద్ద మొత్తంలో యూరియా కొనుగోలు చేయటంతో చిన్నకారు, సన్నకారు రైతులకు యూరియా అందకపోవటంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. యూరియా కొరతను ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు యూరియాను బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముతున్నారన్నారు. వ్యాపారుల వద్ద అడ్డగోలు ధరలు చెల్లించలేక కొనుగోలు చేసినా సరిపోక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. యూరియా కొరతతో రైతులు వేసిన వరి పంట ఎదుగుదల మందగించటంతో రైతులు మరింత నష్టానికి గురి కావల్సి వచ్చే పరిస్థితి ఏర్పడుతుందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జిల్లాలో యూరియా కొరత లేకుండా తక్షణమే రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయాలని కోరుతున్నామన్నారు. లేనిచో ఈసీజన్‌లో వరి పంట దిగుబడి తీవ్రంగా తగ్గి రైతుల జీవితాలు సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదముందని తెలిపారు.

# ఘనంగా జగన్నాథ రథయాత్ర

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** ఇస్కాన్ భీమ్‌గల్ శాఖా ఆధ్వర్యంలో గురువారం నాడు జగన్నాథ రథయాత్రను కన్నుల పండువగా నిర్వహించారు.హనుమాన జంక్షన్ నుండి ప్రారంభమైన యాత్ర పట్టణ పుర వీధుల గుండ వాగుగడ్డ హనుమాన ఆలయం వరకు కొనసాగింది. విద్యార్థుల నృత్యం అందరిని ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ఇస్కాన్ భక్తబృందం జవ్వాజి శ్రీనివాస్,శివకుమార్,వెంకటేష్,కనికరం మధు,ప్రవీణ్,ఆరె రవీంధర్ తదితరలు పాల్గోన్నారు.

# ప్రజల రక్షణ.. పోలీసుల బాధ్యత

**ప్రజాపక్షం/ కాసిపేట :** ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత అని, నేరాలనిర్మూలనకోసం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించామని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ అన్నారు. శనివారం కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మామిడిగూడెంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహి ంచారు.ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో కొత్త వ్యక్తులు, నేరస్తులుషెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కొత్త వ్యక్తులు అద్దెకు వస్తే వారి పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని అన్నారు. వాహన తనిఖీలు నిర్వ హించి సరైన పత్రాలు లేని 25 బైక్ లను,3ఆటోలనుసీజ్ చేశారు. అలా గేగుడుంబా అమ్ముతున్న వ్యక్తి వద్ద నుంచి రెండున్నర లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని ఎక్సైజ్ శాఖకు అప్పగిం చారు. రెండు బెల్ట్ షాపుల్లో లిక్కర్ స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. సిఐ శశిధర్ రెడ్డి, దేవపూర్ ఎస్ఐ, మందమర్రి ఎస్ఐ, ఎక్సైజ్ శాఖ ఫోర్స్, మందమర్రి సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్పొరేట్ నుండి స్వర్ణకార వృత్తిని కాపాడండి

**ప్రజాపక్షం/ ఆర్మూర్ :** కౌలే జగన్నాథం రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు మునిసిపల్ కేంద్రంలోని శనివారం స్వర్ణకారులు అంబేడ్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి నిరసన తెలిపారు. వారు మాట్లాడారు. కార్పొరేట్ సంస్థల నుండి స్వర్ణకార వృత్తిని కాపాడాలని డిమాండ్ చేశారు. మల్బార్ గోల్డ్ సంస్థ స్వర్ణకారులను దెబ్బతీసేలాబంగారుఆభరణాలతయారుచేయడంసరికాదన్నారు. మల్బార్ గోల్డ్ సంస్థ వల్ల సగం దుకాణాలు తెరవలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పనిలేక స్వర్ణకారులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వాపోయారు. వేల్పూర్ మండల అధ్యక్షుడు నూనె గంగాధర్, ఆర్మూర్ జనరల్ సెక్రెటరీ శ్రీరాం నరసయ్య, యువజన సంఘం అద్యక్షుడు రాగి నరేస్, నరేందర్ చారి, టి. నరేష్, రవి ఉన్నారు.

# సామాజిక న్యాయం, సమరభేరి సభను చూసి ఓర్వలేక..

**ప్రజాపక్షం/నిర్మల్‌ప్రతినిధి :** అగ్రవర్ణాలకి అందలం అన్నట్టు బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవిని రామచంద్రరావుకు కట్టబెట్టి సామాజిక న్యాయం గురించి మాట్లాడడం బండి సంజయ్ కు నోరేలా వచ్చింది పిసిసి ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి లో పదుల సంఖ్యలో బీసీలు అధ్యక్ష స్థానాన్ని ఆశించినప్పటికి అందరికి పక్కనపెట్టి అగ్రవర్ణాల కట్టబెట్టడం బిజెపికి ఏ రకమైన సామాజిక న్యాయమని ప్రశ్నింస్తున్నాం సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఎస్సీల వర్గీకరణ చేస్తామని తీర్పు వచ్చిన అరగంట లోనే ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న సామాజిక న్యాయం కాదా దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రం లో లేని విధంగా కులగనన చేపట్టిన తెలంగాణ ప్రభుత్వ జనాభా ఉంప్రాతిపదికన న్యాయం చేస్తామని విద్యా ఉద్యోగ రాజకీయాల్లో రిజర్వేషన్లు చేపడతామని చెప్పడం సామాజిక న్యాయం కాదా ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో ముగ్గురు మంత్రులకు మంత్రివర్గంలో తీసుకోవడం ఆ ముగ్గురు ఏ సామాజిక వర్గానికి చెందిన వారో బండి సంజయ్‌కు తెలియదా కళ్ళ మూసుకొని ఆరోపణలు చేయడం నోటికి ఏది వడితే అది మాట్లాడం బండికి రొటిన్ గామారిందని కేంద్రమంత్రిగా ఉంటూ ఇలా మాట్లాడడం మంచిది కాదని హితవు చెప్తున్నాను అంతేకాకుండా తనలాంటి సామాన్య కార్యకర్తను రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించడం సామాజిక న్యాయం కాదా అని బండి సంజయ్ ని ప్రశ్నిస్తున్నాను కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే ఆకాశంపై ఉమ్ము వేసిన చందంగా ఉంటుందని, అది ఉమ్మివేసిన వారిపైన పడుతుందని ఈ ప్రకటనలో తెలిపారు. ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారన్నారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన



**ప్రజాపక్షం/మాక్లూర్:** మండలంలోని నర్సింగ్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అదే విధంగా షీ టీంపై మహిళలు, బాలికలపై సైబర్ నేరాలు, యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కల్పించామని ఎస్సై రాజశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో ఎఎస్సై రమేష్, సిబ్బంది, స్కూల్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సరళ, ఫ్యాకల్టీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదివాసీల అభివృద్ధికి నిధులు ఇవ్వండి..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ,ఫైనాన్స్ సెక్రటరీను కలిసి వినతి పత్రం అందజేసీన ఖానాపూర్ ఎమ్మెల్యే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పీవీటీజీలు, కోలాం, తోటిలు, చెంచులు,కొండరెడ్లు, ఐటిడిఎ, సిసిడీపీ ద్వారా నిర్మించుకున్న ఇండ్ల నిర్మాణ పనులకు సంబంధించిన పెండింగ్లో ఉన్న 16 కోట్ల రూపాయల బిల్లులను త్వరగా విడుదల చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ శరత్ కుమార్, ఫైనాన్స్ సెక్రటరీ సందీప్‌కుమార్, సుల్తానియను కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. పివిటిజిలు అప్పులు చేసి ఇండ్లను నిర్మించారని, త్వరగా నిధులను విడుదల చేయాలని కోరారు. దీనిపై ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ శరత్‌కుమార్, ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియ స్పందిస్తూ,నెల రోజుల్లోగా నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావు తదితరులు ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ గద్దె కోసం శంకుస్థాపన

**ప్రజాపక్షం/నిర్మల్‌రూరల్:** ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కోసం శంకుస్థాపన జరిగింది. ముఖ్య అతిథిగా నిర్మల్ కోఇన్చార్జి రేణిగుంట్ల సాగర్ మాదిగ పాల్గొని భూమి పూజ చేశారు. మాజీ ఎంపీపీ దౌలంబి మౌలానా,ఉపసర్పంచ్ బొంపాల చిన్నయ్య, నిర్మల్ మండల ఇన్చార్జ్ నమస్కర్ లక్సమన్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కంజర్ బాబు, నర్సాపూర్ ముత్తన్న, ఆలూరు శ్రీనివాస్, చిట్యాల సాయన్న, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ చోరీకి యత్నం

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండల కేంద్రంలో శణివారం జరిగిన సంతలో ఓ యువకుడు సెల్‌ఫోన్ చోరీకి విఫలయత్నం చేశాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నిజాంసాగర్‌లో సంతరోజు కావడంతో కూరగాయలు కొనుగోలు చేసేందుకు వచ్చిన ఓ వ్యక్తి జేబులో నుండి సెల్ ఫోన్ చోరి చేసిన వ్యక్తి మొబైల్‌తో పారిపోతూ ఉండగా స్థానికులు పట్టుకునే ప్రయత్నం చేయడంతో అతను సెల్ ఫోన్ అక్కడే కింద పడేసి తప్పించుకుని పారిపోయినట్లు పేర్కొన్నారు. గత కొన్ని వారాలుగా నిజాంసాగర్ సంతకు వచ్చిన వారి వద్ద నుండి సెల్‌ఫోన్లు చోరీ చేస్తున్నారు. చోరీలను అరికట్టాలని సంతకు వచ్చిన ప్రజలు పోలీసులను కోరుతున్నారు.

## సేవా కార్యక్రమాల్లో ‘ఇందూరు యువత’ ఫస్ట్



**ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి:** ఇందూరు యువత స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని అ ధ్యక్షులు మద్దుకూరి సాయిబాబు అన్నారు. శనివారం ఇందూరు యువ త స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినెల నిర్వహించే సమీక్షా సమావేశం కార్యాలయంలో అధ్యక్షులు మద్దుకూరి సాయిబాబు ప్రధాన కార్యదర్శి బాలకిషన్ సమక్షంలో నిర్వహించారు. సంస్థ చేస్తున్న కార్యక్రమాలపై కార్యవర్గానికి తెలియపర్చారు. అనంతరం నూతనంగా నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించిన రూపకల్పనకై కార్యవర్గం సూచనలు, సలహాలు అందించారు. ఉపాధ్యక్షులు సుజాత, సూర్యరాజ్, గౌరవ సలహాదారులు పట్టేవార్ శ్రీనివాస్, ఈసీ మెంబర్స్ మద్ది గంగాధర్, సుజాతరెడ్డి, సంతోష్‌రెడ్డి, రాజు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీలో ప్రోటోకాల్ వివాదం..



**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండలంలోని రైతు వేదికలో శనివారం మండల తహసిల్దార్ ఎస్ ఏ కలీం,ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు మధ్య ప్రోటోకాల్ వివాదం చోటుచేసుకుంది. కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన అధికారులు ప్రోటోకాల్ ఉన్న నాయకులని పిలవకపోగా బిఆర్ఎస్ నాయకులే వేదికను ఆక్రమించుకొని ప్రోటోకాల్ ఉన్న నాయకులు ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యే కలుగ చేసుకుని ఇక్కడ సీనియర్లకే ప్రాధాన్యత ఉంటుందని మీరు జూనియర్లు అంటూ మాట్లాడడం కాంగ్రెస్ నాయకులకు కించపరిచే విధంగా ఉందని భావించి ఎమ్మార్వోతో వాగ్వివాధానికి దిగారు అనంతరం ఎమ్మెల్యే కలుగజేసుకొని వేదికపైకి పదవి లో ఉన్న కాంగ్రెస్ నాయకులను పిలిచి గొడవను సద్దుమణిగించారు.అనంతరం 44 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు బిఆర్ఎస్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలల మరమ్మతులకు నిధులు మంజూరు

### జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లాలోని 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలల మరమ్మతులు, మంచి నీటి వసతి, కరెంట్ రిపేర్లు ఇతర కనీస వసతుల నిమిత్తం 3 కోట్ల 23 లక్షల ఒక వెయ్యి రూపాయలను రాష్ట్ర ఇంటర్ బోర్డు కమీషనర్ శ్రీకృష్ణ ఆధిత్య మంజూరు చేసినట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు 30 లక్షలు, నిజామాబాద్ ప్రభుత్వ బాలుర ఖిల్లా జూనియర్ కళాశాలకు 56 లక్షలు, డిచ్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 14 లక్షలు, మాక్లూర్ ప్రభుఏత్వ జూనియర్ కళాశాలకు 10 లక్షలు, మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 26 లక్షల 35 వేలు, వర్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 20 లక్షల 50 వేలు, బోధన్ మధుమలాంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 10 లక్షల 70 వేలు, ఆర్మూర్ బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 16 లక్షలు, ఆర్మూర్ బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 24 లక్షలు, భీమ్‌గల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 18 లక్షలు, ఐలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 9 లక్షలు, బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 33 లక్షల 5 వేలు, ధర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 25 లక్షలు, కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 30 లక్షల 50 వేలు మంజూరైనట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి తెలిపారు. ఇంటర్ విద్య బలోపేతం కోసం కళాశాలలో విద్యార్థులకు మంచినీటి వసతి మరుగుదొడ్ల నిర్వహణ, కళాశాలలకు సున్నం వేయటం, ఇతర చిన్నచిన్న మరమ్మతులు, ఫర్నిచర్ విద్యార్థులకు బెంచీలు, బ్లాక్‌బోర్డుల నిర్మాణానికి ఈ నిధులను వెచ్చించనున్నట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి తెలిపారు.

## ఘనంగా నృసింహస్వామి కల్యాణం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** స్వాతి నక్షత్రం సందర్భంగా శనివారం ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కల్యాణం పురస్కరించుకొని ఆలయం లో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవం ప్రతినెల స్వాతి నక్షత్రం రోజున నిర్వహిస్తారు. కల్యాణం సందర్భంగా భక్తులు స్వామి వారి కల్యాణంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కొండమాచార్యులు ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య స్వామి వారి కల్యాణాన్ని జరపించారు. అనంతరం పల్లకిసేవ, అన్నదాన కార్యక్రమాన్ని,అలాగే సాయంత్రం స్వామి ఉంజాల్ సేవ నిర్వహించారు.

## త్రిపుల్ ఐటీకి నలుగురు విద్యార్థులు

**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండలానికి చెందిన నలుగురు విద్యార్థులు త్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పిట్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవిసింగ్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన సయ్యద్ యాసిన్, శ్రీకాంత్‌రెడ్డి, మణిదీప్, నిహారిక నలుగురు విద్యార్థులు త్రిపుల్ ఐటీకి ఎంపిక కావడం పట్ల అధ్యాపకబృందం, గ్రామ పెద్దలు సైతం విద్యార్థులను అభినందించారు. త్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులు మరిన్ని ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించాలని వారు ఆకాంక్షించారు.

## నకిలీ గడ్డిమందు విక్రయం..

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** గడ్డి మందు కోరకు ఎరువుల దుకాణంకు వెళితే సోయపంట నాశనం అయ్యిందంటు రైతులు ఆందోళన చేశారు. వివరాల్లోకి వెళితే కమ్మర్‌పల్లి మండల కేంద్రానికి చెందిన జోన్నల భూమేశ్వర్ ఎరువుల దుకాణం వద్ద పలువురు రైతులు ఆందోళన చేశారు. తమ పోలాల్లో గడ్డి పెరిగిందని దుకణా యజమానికి తెలపడంతో మందులు ఇచ్చారని రైతులు తెలిపారు.దీంతో గడ్డి చనిపోవడంమాటేమోగాని ఉన్న 200వందల ఎకరాల సోయాపంట మొత్తం చనిపోయిందని వాపోయారు.షాపు యజమానికి తెలపగా తమకు సంబంధం లేదనడంతో రైతులు షాపుని ముట్టడించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు




**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో పట్టణ కేంద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు 14 సంవత్సరాల బాలుర విభాగంలో ఎం సంప్రీత్ 60 మీటర్లలో గోల్డ్ మెడల్, లాంగ్ జంప్ గోల్డ్ మెడల్,జి హర్షవర్ధన్ 60 మీటర్లలో గోల్డ్ మెడల్, లాంగ్ జంప్ గోల్డ్ మెడల్, 600 మీటర్లలో గోల్డ్ మెడల్, ఎస్ గగన్ 60 మీటర్లలో సిల్వర్ మెడల్,లాంగ్ జంప్ సిల్వర్ మెడల్ సాధించారు. అదేవిధంగా 14 సంవత్సరాల బాలికల విభాగంలో శ్రీనిధి 60 మీటర్లలో సిల్వర్ మెడల్,600 మీటర్ బ్రాంచ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి ఎంపికైన క్రీడాకారులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 6న హనుమకొండ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ, సతీష్, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.



## హెల్ప్ లైన్‌తో భాదిత కుటుంబాలకు సమాచారం

డిఆర్‌ఓ పద్మజ రాణి

**ప్రజాఫక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** సంగారెడ్డి కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ ద్వారా పటాన్ చెరు మండలం పాశమైలారం ప్రారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదం బాదిత కుటుంబాలకు ఎప్పటి కప్పుడు సమాచారం అందిస్తున్నామని డీఆర్వోపద్మజా రాణి తెలిపారు. ప్రమాద భాదితుల వివరాలు తెలుసుకునేందుకు శనివారం 39 వరకు ఫోన్ కాల్స్ వచ్చాయని వాటికి స్పందించి క్షతగాత్రుల వివరాలను సంబందితులకు అందించామని డీఆరోఓ తెలిపారు. హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు 166 ఫోన్ కాల్స్ వచ్చాయని తెలిపారు. బాదితుల కుటుంబ సభ్యులు ,ఇతరులు తక్షణ సమాచారం కోసం 08455276155 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన ఉండాలి..

**ప్రజాపక్షం/బెజ్జంకి:** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఏఎస్ఐ శంకర్రావు అన్నారు.శనివారం మండల పరిధిలోని వీరాపూర గ్రామంలో స్థానిక ఎస్ఐ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో డ్రంక్ ఆండ్ డ్రైవ్,సైబర్ నేరాలు,గంజాయి వంటి మత్తు పదార్థాలు వాటి వలన కలిగే అనర్థాలు వంటి తదితర అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.అనంతరం నేరాలను నియంత్రించేందుకు గ్రామంలో కమ్యూనిటీ సీసీ కెమోరాల ఏర్పాటులో భాగంగా గ్రామస్తులు 8 సిసి కెమోరాలను ఏర్పాటు చేసుకున్నారు.కెమోరాల ఏర్పాటుకు సహకరించిన గ్రామస్తులందరిని ఎస్ఐ అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

## కష్టకాలంలో పుట్టిన రోజు వేడుకలు సరికాదు

పార్టీ శ్రే ణులకు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి



**ప్రజాఫక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** పటాన్ చెరు పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో జరిగిన ఘోరా ప్రమాదం ప్రతి ఒక్కరిని కలచి వేసిందని ,ఇలాంటి సందర్భంలో తన పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం మంచిది కాదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మీడియాకు చెప్పారు. ఘటనలో 39 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత భాదాకరమన్నాడు. సంగారెడ్డి నియోజకవర్గంతో పాటు జిల్లాలో ఇతర ప్రాంతాల్లో ఎక్కడ కూడా బర్త్ డే జరపవద్దని పార్టీ శ్రేణులకు సన్నిహితులకు ఆయన సూచించారు. ప్లేక్సీలు ఏర్పాటు చేయవద్దని వేడుకల వద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా ఈ నెల 7 జగారెడ్డితో పాటు కూతురు జయారెడ్డి పుట్టిన రోజు ప్రతి ఏటా పార్టీ శ్రేణులు సన్నిహితులు సంగారెడ్డి ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలోనే ముందుస్తుగా జగ్గారెడ్డి మీడియా ద్వారా సమాచారం పంపారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి అన్యూహ్యా స్పందన



**ప్రజాఫక్షం/ హత్నూర:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో మల్లారెడ్డి హాస్పిటల్ ఆద్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరం ఏర్పాటు చేసినట్లు డా. మహామూద్ తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం వరకు ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించడం జరిగిందని అందులో భాగంగా 306 మందికి టెస్టు లు చేయగా అందులో 70 మంది అడ్మిషన్ అయ్యారని వారిని సోమవారం రోజు బస్సులో తీసుకువెళ్లి వారికి అవసరమైన చికిత్స అందిస్తామని ఆయన సూచించారు. శనివారం నిర్వహించిన ఉచిత మోగా వైద్య శిభిరానికి అనూహ్య స్పందన వచ్చిందని మిగితా పేషంట్లకు వారికి కావాల్సిన టాబ్లెట్స్ ,సిరప్, చిన్న పిల్లలకు అవసరమైన మందులు అందచేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మహమూద్ తో పాటు జనరల్ ఫిజిషియన్ ,ఆర్థోఫెడక్ కంటి వైద్యులు ఉన్నారు. కాగా సిరిపురం గ్రామంలో మల్లారెడ్డి హాస్పిటల్ ఆద్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసేనందుకు మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్ శ్రీకాంత్ రెడ్డి నగేష్‌గౌడ్ రంగారెడ్డి బిక్షపతి లచ్చయ్య ధన్యవాదాలు తెలిపారు.

## మండలంలో నిరూపయోగంగా సమీకృత మార్కెట్..

ఎఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేని మహేష్



**–ప్రజాపక్షం/బెజ్జంకిఫ:** ఒడల కేంద్రంలో సమీకృత మార్కెట్ లక్షలు వెచ్చించి నిర్మాణం చేపడితే నిరూపయోగంగా మారిందని క్రయవిక్రమాలు వారసంత సమీకృత మార్కెట్లోనే నిర్వహించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మండల కార్యదర్శి దొంతరవేని మహేష్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని సమీకృత మార్కెట్‌ను ఏఐవైఎఫ్ నాయకులతో కలిసి సందర్శించి పరిశీలించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సమీకృత మార్కెట్‌ను నిర్మించినా వార సంతాను రోడ్డుపైనే క్రయవిక్రయాలు జరుపుతున్నారని రోడ్డుకి ఆరువైపుల దుకాణాలను ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని వేదన వ్యక్తం చేశారు.మాసం విక్రయదారులు మండల కేంద్రంలో తమ ఇష్టానుసారంగా డ్రైనేజీల వద్ద విక్రయిస్తున్నారని అలాంటప్పుడు సమీకృత మార్కెట్‌ను ఎందుకు నిర్మించినట్లని ప్రశ్నించారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వారసంతను మాంస విక్రయదారులను మార్కెట్లో కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని లేని యోడల నిరూపయోగంగా ఉన్న సమీకృత మార్కెట్ పై స్థానిక అధికారులపై సంబంధిత జిల్లా అధికారులకు పిర్యాధు చేస్తామని ఏఐవైఎఫ్ పక్షనా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు బోనగిరి శ్రావణ్,నాయకులు చరణ్,క్షనివాస్,నరేస్,తదితరులు పాల్గొన్నారు.

## ‘‘మద్రాస్ ఐఐటితో ధూల్మిట్ట పాఠశాల భాగస్వామ్యం’’

ధూల్మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాల విధ్యార్థులకు ఐఐటి ఫౌండేషన్ కోర్సులు ప్రారంభం



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు నేడు ఉత్తమ ఫలితాలు సాధనలో ముందున్నాయి. ఇందుకు పోటితత్వంతో బోధించే ఉపాధ్యాయులు, అదే విధమైన చురుకుదనంతో ముందుకు సాగుతున్న విద్యార్థులు ఉండదంతో, ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నాయి. సిద్దిపేట జిల్లాలోని ధూల్మిట్ట మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి ప్రభుత్వ పాఠశాలగా స్కూల్ కనెక్ట్ ప్రోగ్రామ్‌లో బాగంగా మద్రాస్ ఐఐటిలో ధూల్మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలాబరేట్ అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మద్రాస్ ఐఐటి నుండి కన్ఫర్మేషన్ లెటర్ వచ్చిందని కర్ణాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ... ఈ స్కూల్ కనెక్ట్ ప్రోగ్రామ్ ద్వార పదవ తరగతిలోనే విద్యార్థులు వివిధ ఫౌండేషన్ కోర్సులు పూర్తి చేయవచ్చని తెలిపారు. డాటా సైన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎరోస్పేస్, ఎలక్రానిక్స్ కంప్యూటర్ ఫౌండేషన్ వంటికోర్సులన్నీ రెండు నెలల కాల వ్యవధితో ఆన్లైలో పూర్తి చేయవచ్చని తెలిపారు. ఈ కోర్సుల్లో బాగంగా మద్రాస్ ఐఐటి ప్రొఫెసర్లు విద్యార్థులకు పాఠాలు బోధిస్తారని, ఇది విద్యార్థులకు ఓ చక్కని అవకాశం అన్నారు. కోర్స్ పూర్తయిన వారికి మద్రాస్ ఐఐటి నుండి సర్టిఫికెట్ వస్తుందని, ఈ సర్టిఫికెట్‌తో విద్యార్థులకు భవిష్యత్తులో వివిధ కోర్సుల్లో చేరడానికి ప్రోత్సాహకంగా పనిచేస్తుందని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ స్కూల్ కనెక్ట్ కార్యక్రమంలో మొట్టమొదటి ప్రభుత్వ పాఠశాలగా ధూల్మిట్ట ఎంపిక కావడం చాల సంతోషంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం తెలిపారు. తెలంగాణ నుంచి 75 విద్యాసంస్థలు ఈ ఒప్పందం కుదుర్చుకుంటే అందులో చాలా వరకు ప్రైవేట్ పాఠశాలలు, ప్రైవేట్ జూనియర్ కళాశాలలే ఉన్నాయని, మొట్టమెదటి ప్రభుత్వ పాఠశాల ధూల్మిట్ట పాఠశాలనే నని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఇది పాఠశాలకు విద్యార్థులకు ఓ చక్కని సువర్ణ అవకాశం అని విద్యార్థులు అందరూ దీనిని ఉపయోగించుకోవాలని కోరారు. ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను కర్ణాకర్ రెడ్డి, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుడికి సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ పరామర్శ



**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల పరిధిలోని పోతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మానాల రవి తల్లి మానాల రాజవ్వ ఇటీవల మరణించగా శనివారం సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ భాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్,నాయకులు సంగెం మధు,జేరిపోతుల జనార్ధన్ తదితరులున్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి..

ఎఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మ ణ్




**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** ఈ నెల 9న దేశవ్యప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాని ఏఐటీయూసి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మ ణ్ పిలుపునిచ్చారు.శనివారం సిద్దిపేటలోని ఎడ్ల గురువారెడ్డి భవనంలో ఏఐటీయూసి జిల్లా ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అథితిగా లక్ష్మ ణ్ హాజరై మాట్లాడారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ కార్పోరేట్ శక్తులకు పట్టం కడుతున్నారని అన్నారు.కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోర్టులను తీసుకొచ్చిందని కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు.గతంలో సుప్రిం కోర్టు సమాన పనికి సమాన వేతాన్ని చేలించాలని తీర్పు ఇచ్చినప్పటికిని అమలు చేయడంలో విఫలమవుతున్నారని అన్నారు.నిత్యవసర ధరలను పెంచి సామాన్య ప్రజలపై పెనే భారాన్ని మోపుతున్నారని మండిపడ్డారు.సమస్యల పరిష్కారామే ధ్యేయంగా ఈ నెల 9న దేశవ్యాప్తంగా చేపట్టే సమ్మెకు వివిధ రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి జిల్లా ఉపాధ్యక్షులు పిట్ల మల్లేశం,తపసుపల్లి భిక్షపతి,భవన నిర్మాణ సంఘం అధ్యక్షకార్యదర్శులు బేకంటి సంపత్,శివలింగ,ఐలయ్య,ఆంజనేయులు, రాజు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మేదరి సంఘం రాష్ట్ర మహాసభను బహిష్కరిస్తున్నాం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :**వరంగల్ నగరంలోని హంటర్ రోడ్ లోని అన్నపూర్ణేశ్వరి గార్డెన్ (శ్రీ కన్వెన్షన్) లో నేడు ఆదివారం జరిగే మహేంద్ర (మేదరి) సంఘం రాష్ట్ర మహాసభ ను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తూ పూర్తిగా బహిస్కరిస్తున్నామని ఖిలా వరంగల్ మండలం మహేంద్ర (మేదరి) సంఘం అధ్యక్షులు అనుమనగండ్ల రాజశేఖరం, ప్రధాన కార్యదర్శి శేర్ల సురేష్ తెలిపారు. కరీమాబాద్ లోని చిన్నబ్రిడ్జి వద్ద శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ, నేటి రాష్ట్ర మహా సభకు పట్టణ, ఖిలా వరంగల్ మండలం మేదరి సంఘం సభ్యులు ఎవరు హాజరు కావటం లేదని, వరంగల్ జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కలిసి సంఘం లో లేనటువంటి సభ్యులను రాష్ట్ర కార్యవర్గం లో తీసుకుని పదవులను అమ్ముకున్నారని అన్నారు. వరంగల్ జిల్లా మహేంద్ర సంఘం ఒక భోగస్ సంఘమని ఇందుకు సభ్యులు ఎవరూ సమావేశం కు వెళ్ళవద్దని హెచ్చరించారు. నేటి రాష్ట్ర మహాసభ వద్ద పెద్ద ఎత్తున నిరసన తో పాటు ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో కోశాధికారి తమ్మినేని రాజేష్, ప్రచార కార్యదర్శి శేర్ల సోమయ్య, సభ్యులు శేర్ల సాంబయ్య, దీకొండ రమేష్, దీకొండ రాజు, మన్న రాకేష్ తదితరులు పాల్గొన్నారు.